APTEL/2023/88044

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్
People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 248 | ఎడిటర్ : ఎం. రమేష్ | గురువారం, ఆగస్టు 8, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-






## చేనేతను అన్ని విధాలుగా..
# ఆదుకుంటా

జిఎస్టీ రద్దు కోసం కేంద్రంతో పోరాడుతా

బిసిలకు 33శాతం రిజర్వేషన్లకు అసెంబ్లీలో తీర్మానిస్తా

చేనేత సభలో చంద్రబాబు ప్రకటన

స్టాళ్లను సందర్శించి..భువనేశ్వరి కోసం రెండు చీరల కొనుగోలు

2

విజయవాడ,ఆగస్ట్7(పీపుల్స్ మోటివేషన్): చేనేత కార్మికులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఏపీ సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. చేనేతకారులకు ఇచ్చిన అన్ని పథకాలనూ వైకాపా సర్కారు రద్దు చేసిందని మండిపడ్డారు. కార్మికుల ఆదాయం పెరిగేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. విజయవాడలో జాతీయ చేనేత దినోత్సవంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. స్టాళ్లలో ఉత్పత్తులు పరిశీలించి చేనేత కార్మికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా తన సతీమణి భువనేశ్వరికి రెండు చీరలు కొనుగోలు చేశారు. చట్టసభల్లో వెనుకబడిన వర్గాలకు 33శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో తీర్మానం చేస్తామని ప్రకటించారు. ఇది పార్లమెంటులో చట్టరూపం దాల్చేలా పోరాటం చేస్తామన్నారు. వెనకబడిన వర్గాల్లో అనేక కులాలు ఉన్నాయని, వారి అభ్యున్నతికి కృషి చేస్తానని అన్నారు.

## చేనేతకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటా

యువత కూడా చేనేత వస్త్రాలు ధరిస్తే మంచిది

చేనేతకు జీవం పోయాల్సిన బాధ్యత అందరిదీ

డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ ప్రకటన



2

## ప్రకాశం బ్యారేజీకి
# భారీగా వరదనీరు

70 గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసిన అధికారులు

కృష్ణమ్మ పరవళ్లు చూసి ఉప్పొంగిపోయిన సిఎం

ప్రజలతో కలసి బ్యారేజీ వద్ద సెల్ఫీలు దిగిన బాబు



విజయవాడ,ఆగస్ట్7(పీపుల్స్ మోటివేషన్):

ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణమ్మ పరవళ్లు చూసిన సిఎం చంద్రబాబు పలుకించి పోయారు. ఎన్నాళ్లకెన్నాళ్లకు మళ్లీ జలకళ వచ్చిందంటూ పొంగిపోయారు. కాసేపు అక్కడే ఆగి ఆ దృశ్యాలను చూస్తూ ఉండిపోయారు. విజయవాడలో చేనేత దినోత్సవ వేడుకలు ముగించుకుని ఉండవల్లి వెళ్తూ ప్రకాశం బ్యారేజీపై కాన్వాయ్ ఆపి సీఎం చంద్రబాబు నాయుడు కిందకు దిగారు. బ్యారేజీ వద్ద కృష్ణమ్మ పరవళ్లును ఆసక్తిగా తిలకించారు. వరద ప్రవాహాన్ని చూసేందుకు బ్యారేజీ వద్దకు వచ్చిన సందర్శకులను దగ్గరకు పిలిచి మరీ చంద్రబాబు మాట్లాడారు. సందర్శకులతో చంద్రబాబు సెల్ఫీలు దిగారు.  కృష్ణమ్మ జలకళ ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. నీటి ప్రవాహాన్ని చూస్తుంటే ఎంతో సంతృప్తిగా ఉందంటూ ఆయన సంతోషం వ్యక్తం చేశారు. స్వయంగా ముఖ్యమంత్రి తమ దగ్గరకు వచ్చి మాట్లాడడంతో సందర్శకులు ఆశ్చర్యానికి గురయ్యారు. చాలా సంతోషంగా ఉందని అన్నారు. కృష్ణమ్మకు జలకళ రావడం చూసి ఎంతో సంతోషిస్తున్నట్లు తెలిపారు. ఈ నీటి ప్రవాహాన్ని చూస్తుంటే ఎంతో సంతృప్తిగా ఉందంటూ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.  శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల ప్రాజెక్టు గేట్లు ఎత్తివేయడంతో ప్రకాశం బ్యారేజీకి వరద పోటెత్తుతోంది. దీంతో బ్యారేజీలోని మొత్తం 70 గేట్లను ఎత్తి 73,227 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. మరోవైపు కాల్వల ద్వారా 13,477 క్యూసెక్కుల నీటిని విడిచిపెడుతున్నారు. సాయంత్రం లేదా రాత్రికి లక్షన్నర క్యూసెక్కులకు చేరుకునే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు. గేట్లు ఎత్తిన నేపథ్యంలో కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తున్నారు. దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. కాల్వల ద్వారా విడుదల చేసే వరదనీరు పూడిక ప్రభావంతో రోడ్లపైకి చేరుకోకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

## బీజేపీలో బీఆర్ఎస్ విలీనం దుష్ప్రచారం

ఇలాంటి వార్తల ప్రచారంపై కెటిఆర్ ఆగ్రహం

న్యాయపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరిక



హైదరాబాద్,ఆగస్ట్7(పీపుల్స్ మోటివేషన్):

బీజేపీలో బీఆర్ఎస్ విలీనం లేదు.. అలా తప్పుడు వార్తలు ప్రసారం చేసిన వారిపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటాం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. ఈ మేరకు కేటీఆర్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ పైన, విలీనం లాంటి ఎజెండా పూరిత దుష్ప్రచారం చేస్తున్న మీడియా సంస్థలు, వ్యక్తులు వెంటనే ప్రజలకి వివరణ ఇవ్వాలి. లేదంటే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని కేటీఆర్ హెచ్చరించారు. 24 సంవత్సరాలుగా ఇలాంటి అనేక కుట్రలు, కుతంత్రాలు, కుట్రదారులను ఎదుర్కొన్న పార్టీ మాది. ఇవన్నీ దాటుకొని 24 ఏండ్ల పాటు నిబద్ధతతో, పట్టుదలతో అవిశ్రాంతంగా పోరాడి తెలంగాణ సాధించిన పార్టీ బీఆర్ఎస్. సాధించుకున్న తెలంగాణ సగర్వంగా నిలబెట్టుకొని, అభివృద్ధిలో అగ్రపథాన నిలిపాము అని కేటీఆర్ తెలిపారు. ఆత్మగౌరవం, అభివృద్ధిని పర్యాయపదాలుగా మార్చుకొని ఇతర రాష్ట్రాలకి ఆదర్శంగా ఉండేలా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాము. కోట్లాది గొంతుకలు, హృదయాలు తెలంగాణ ఆత్మగౌరవం, తెలంగాణ గుర్తింపు కోసం పోరాడుతున్నాయి కాబట్టే ఇది సాధ్యమైంది. ఎప్పటిలానే బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల కోసం నిలబడుతుంది.. పోరాడుతుంది. ఇప్పటికైనా అడ్డగోలు అసత్యాలను, దుష్ప్రచారాలను మానుకోవాలి. పడతాం, లేస్తం, తెలంగాణ కోసమే పోరాడుతాం? కానీ తలవంచం.. ఎన్నటికైనా ఎప్పటికైనా అని కేటీఆర్ తేల్చిచెప్పారు.




## పాదయాత్రలో ప్రజల గుండె చప్పుడు విన్నా

మీ ఆశీర్వాదంతోనే డిప్యూటీ సీఎంను అయ్యా

ఆదిలాబాద్‌ను గుండెల్లో పెట్టి చూసుకుంటా

త్వరలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభిస్తాం

ఆర్థిక ఇబ్బందులున్నా హామీలు అమలు చేస్తున్నం

ప్రతి రూపాయినీ జాగ్రత్తగా ఖర్చు పెడుతున్నం

హామీ ఇచ్చినట్టే ధరణి బంగాళాఖాతంలో వేశాం

నిరుద్యోగులకోసం జాబ్ క్యాలెండర్ విడుదల చేశాం

పిప్రిలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

2

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# చేనేతకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటా

**యువత కూడా చేనేత వస్త్రాలు ధరిస్తే మంచిది**
**చేనేతకు జీవం పోయాల్సిన బాధ్యత అందరిదీ**
**డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ప్రకటన**

**విజయవాడ,ఆగస్ట్7(పీపుల్స్ మోటివేషన్) :**

అతిపెద్ద అసంఘటిత రంగాల్లో ఒకటైన చేనేత పరిశ్రమను ఆదుకోవడానికి ఏపీ కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. బుధవారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. చేనేత రంగానికి జీవం పాయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని అన్నారు. చేనేత వస్త్రాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటానని గతంలోనే చెప్పానని, చెప్పినట్లే చేనేత వస్త్రాలు ధరిస్తున్నానని వెల్లడించారు. యువత, ఉద్యోగులు కూడా చేనేత వస్త్రాలు ధరించాలని సూచించారు. నేతన్నలు, చేనేత పరిశ్రమకు మా ప్రభుత్వం భరోసా ఇస్తుందని వివరించారు. చేనేత శాఖల్లో సంస్కరణలు తీసుకొచ్చి ఆదుకుంటామని పేర్కొన్నారు. ఏపీలో చేనేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపేవరకు అండగా ఉంటామని అన్నారు. వారంలో ఒక్కరోజైనా ప్రజలు చేనేత వస్త్రాలు ధరించాలని పవన్ కల్యాణ్ విజ్ఞప్తి చేశారు. ఏపీలో ఉప్పాడ, మంగళగిరి, చీరాల, పెడన, పొందూరు, ఎమ్మిగనూరు, వెంకటగిరి... చేనేత వస్త్రాలకు ప్రతీకలుగా ఉన్నాయని తెలిపారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఆయన చేనేత కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ ఓ ప్రకటన విడుదల చేశారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో చేనేత వస్త్రాలు అనే మాట ప్రజల్లో ఒక భావోద్వేగాన్ని నింపింది. అలాంటి చేనేత రంగానికి జీవంపోయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. రాష్ట్రంలోని ఎన్.డి.ఏ. ప్రభుత్వం కచ్చితంగా చేనేత పరిశ్రమకు, ఈ రంగంపై ఆధారపడ్డ నేతన్నలకు భరోసా ఇస్తుంది. అదే విధంగా ప్రజలు సైతం ఈ రంగానికి ప్రోత్సాహమివ్వాల్సిన అవసరం ఉంది. కొన్నేళ్ల కిందట నేను చేనేత వస్త్రాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటాను అని చెప్పాను. ఆ క్రమంలోనే నేత వస్త్రాలను ధరిస్తున్నాను. అదే విధంగా యువత, ఉద్యోగులు వారంలో ఒక రోజైనా చేనేత వస్త్రాలను ధరిస్తే ఈ రంగంపై ఆధారపడ్డవారికి ధీమా కలుగుతుందని అన్నారు.

## ప్రధాని మోడీకి అరుదైన కానుక

**ప్రత్యేకతను చాటుకున్న ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు**

**న్యూఢిల్లీ,ఆగస్ట్7(పీపుల్స్ మోటివేషన్):**

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీకి తెదేపా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అపురూప కానుకను అందజేశారు. ప్రధానిగా హ్యాట్రిక్ విజయం సాధించిన మోదీ లఘు చిత్రాన్ని ఓ చేనేత కుటుంబానికి చెందిన దంపతులతో ప్రత్యేకంగా నేయించారు. ఈ కానుకను ప్రధానికి స్వయంగా అందజేశారు. ఎంపీ అప్పలనాయుడు సూచన మేరకు ఈ చిత్రాన్ని విజయనగరం లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని ఎచ్చెర్ల అసెంబ్లీ నియోజకవర్గం లావేరు మండలానికి చెందిన బాసిన నాగేశ్వరరావు, లక్ష్మి దంపతులు జూన్ మొదటి వారం నుంచి 40 రోజుల పాటు శ్రమించి పూర్తి చేశారు. మూడు అడుగుల వెడల్పు, ఆరు అడుగుల పొడవు కలిగిన చేనేత వస్త్రంపై మోదీ చిత్రాన్ని తీర్చిదిద్దారు. బుధవారం స్వయంగా ఎంపీ అప్పలనాయుడు మోదీకి ఈ చిత్రపటాన్ని అందజేయగా.. ఆయన చాలా సంతోషం వ్యక్తం చేశారు. చాలా చాలా ధన్యవాదాలు అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం రోజున ఈ కానుక అందుకోవడం ఓ తీయని జ్ఞాపకంగా భావిస్తున్నట్లు మోదీ తెలిపారు. 40 రోజులపాటు శ్రమించి చేనేత వస్త్రంపై రూపొందించిన బాసిన నాగేశ్వరరావు, లక్ష్మి దంపతులను ప్రధాని అభినందించారని అప్పలనాయుడు తెలిపారు. అంతేకాకుండా పీవీజీ రాజు జీవిత చరిత్ర పుస్తకాన్ని కూడా మోదీకి అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు గురించి మోదీ అడిగారని తెలిపారు. అశోక్ గజపతిరాజు ఎలా ఉన్నారు? ఆయన ఆరోగ్యం ఎలా ఉంది? అని వాకబు చేశారన్నారు. పీవీజీ రాజు జీవిత చరిత్ర పుస్తకాన్ని ఇవ్వగానే నాలుగైదు పేజీలు తిరగేశారని.. ఆయన ఫొటోలను మోదీ పరిశీలనగా చూశారన్నారు. గుడ్.. గుడ్.. అని ప్రశంసించారని అప్పలనాయుడు తెలిపారు. పీవీజీ రాజు ఒక సామాజిక చైతన్యవేత్త అని ప్రధాని కొనియాడారన్నారు.

## జగన్ సెక్యూరిటీపై దుష్ప్రచారం

**మాజీమంత్రి అంబటిరాంబాబు వెల్లడి**

**అమరావతి,ఆగస్ట్7(పీపుల్స్ మోటివేషన్):**

వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు ఏదైనా జరిగితే కూటమి ప్రభుత్వానిదే బాధ్యత అని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. ఎస్ఆర్‌సీ రిపోర్టు రాకుండానే వైఎస్ జగన్ సెక్యూరిటీని ప్రభుత్వం తీసేసిందని మండిపడ్డారు. జగన్ ఓడిపోయాడు.. కానీ చావలేదని స్వయంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడారని.. ఇలాంటి పరిస్థితుల్లోనే సెక్యూరిటీ కోసం కోర్టుకు వెళ్లామని చెప్పారు. వైఎస్ జగన్ సెక్యూరిటీపై కూటమి నేతలు విచిత్రమైన ప్రచారం చేస్తున్నారని అంబటి రాంబాబు అన్నారు. చంద్రబాబు జ్ఞానాన్ని కోల్పోయి మాట్లాడుతున్నారని, కూటమి ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. అబద్దాన్ని పదే పదే చెబితే నిజమైపోదని తెలిపారు. జగన్‌కు ఎక్కువ భద్రత ఉన్నట్లుగా గోబెల్స్ ప్రచారం చేశారని అన్నారు. వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 986 మంది సెక్యూరిటీ ఉన్నారని ప్రచారం చేశారని గుర్తుచేశారు. అప్పట్లో జగన్‌కు ఉన్నది కేవలం 139 మంది సెక్యూరిటీనే అని స్పష్టం చేశారు. నారా లోకేశ్ కూడా జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని అంబటి రాంబాబు మండిపడ్డారు. 10 మంది సాయుధ గార్డులతో సెక్యూరిటీ ఉన్నారని, కాన్వాయ్‌లో రెండు మూడు బుల్లెట్ ప్రూఫ్ కార్లు ఉన్నాయని మాట్లాడుతున్నారని అన్నారు. జగన్ కాన్వాయ్‌లో ల్యాండ్‌క్రూజర్ కార్లు ఉన్నాయని లోకేశ్ అంటున్నారని.. ల్యాండ్ క్రూజర్ ఎక్కడుందో చూపించాలని లోకేశ్‌కు సవాలు విసిరారు. ఒక డొక్కు బుల్లెట్ ప్రూఫ్ కారు మాత్రమే ఇచ్చారని చెప్పారు. అలిపిరి ఘటన తర్వాత చంద్రబాబు ఎన్ఎస్‌జీ సెక్యూరిటీ తెచ్చుకున్నారని అన్నారు. ఆయన ప్రతిపక్షంలో ఉన్నప్పుడు దాన్ని ఎవరూ తగ్గించమని కోరలేదని పేర్కొన్నారు. మరి ఇప్పుడు వైఎస్ జగన్ సెక్యూరిటీని ఎందుకు తగ్గించారని ప్రశ్నించారు. కక్ష సాధింపు చర్యతో వ్యవహరించవద్దని కూటమి ప్రభుత్వానికి అంబటి రాంబాబు హితవు పలికారు. మాజీ ముఖ్యమంత్రికి ఇవ్వాల్సిన సెక్యూరిటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వైఎస్ జగన్ భద్రత తగ్గించడం వల్ల ఏదైనా జరిగితే దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు.

# చేనేతను అన్ని విధాలుగా అండగా ఉంటా






**జిఎస్టీ రద్దు కోసం కేంద్రంతో పోరాడుతా**
**బిసిలకు 33శాతం రిజర్వేషన్లకు అసెంబ్లీలో తీర్మానిస్తా**
**చేనేత సభలో చంద్రబాబు ప్రకటన**
**స్టాళ్లను సందర్శించి..భువనేశ్వరి కోసం రెండు చీరల కొనుగోలు**

**విజయవాడ,ఆగస్ట్7(పీపుల్స్ మోటివేషన్):**

చేనేత కార్మికులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఏపీ సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. చేనేతకారులకు ఇచ్చిన అన్ని పథకాలనూ వైకాపా సర్కారు రద్దు చేసిందని మండిపడ్డారు. కార్మికుల ఆదాయం పెరిగేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. విజయవాడలో జాతీయ చేనేత దినోత్సవంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. స్టాళ్లలో ఉత్పత్తులు పరిశీలించి చేనేత కార్మికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా తన సతీమణి భువనేశ్వరికి రెండు చీరలు కొనుగోలు చేశారు. చట్టసభల్లో వెనుకబడిన వర్గాలకు 33శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో తీర్మానం చేస్తామని ప్రకటించారు. ఇది పార్లమెంటులో చట్టరూపం దాల్చేలా పోరాటం చేస్తామన్నారు. వెనకబడిన వర్గాల్లో అనేక కులాలు ఉన్నాయని, వారి అభ్యున్నతికి కృషి చేస్తానని అన్నారు. నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు న్యాయం చేస్తాం. తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు, స్పీకర్ పదవులను బీసీలకే ఇచ్చాం. మంత్రివర్గంలోనూ అగ్రస్థానం కల్పించిన పార్టీ మాది. బీసీలు.. ఆది నుంచీ పార్టీకి అండగా ఉన్నారు. స్థానిక సంస్థల్లో మళ్లీ రిజర్వేషన్లు తెస్తాం. చేనేత రంగంలో సమగ్ర విధానం తీసుకొస్తాం. చేనేతకారుల్లో నైపుణ్యం పెంచి ఆధునిక శిక్షణ ఇప్పిస్తాం. వారికి ఆరోగ్యబీమా కల్పిస్తాం. చేనేత కార్మికులకు జీఎస్టీ తొలగించేందుకు ప్రయత్నిస్తాం. జీఎస్టీ తొలగించకుంటే రియంబర్స్ చేస్తాం అని ప్రకటించారు. నేతన్నలకు రూ.67 కోట్లు ఇచ్చి న్యాయం చేస్తాం. నేతన్నలు సామూహికంగా పనిచేసే విధానానికి శ్రీకారం చుడతాం. చేనేత మగ్గాల కోసం రూ.50వేలు సాయం చేస్తాం. ప్రజలంతా చేనేత వస్త్రాలు ధరించాలి. చేనేత పరిశ్రమను కాపాడటం మన బాధ్యత. నెలకు ఒకరోజైనా చేనేత వస్త్రాలు ధరించాలని పిలుపునిస్తున్నానని అన్నారు. చేనేత వస్త్రాలకు ఆన్‌లైన్ మార్కెటింగ్‌ను ప్రోత్సహిస్తాం. చేనేత మరమగ్గాల కార్మికులకు, సౌర విద్యుత్ ప్యానెళ్ల ద్వారా ఉచిత విద్యుత్ అందిస్తాం. చేనేత కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తాం. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా చేనేతలో సహజ రంగులను ప్రోత్సహిస్తాం అని చంద్రబాబు తెలిపారు. ఏపీలో ఏ శాఖలో చూసినా దోపిడీ, విధ్వంసం, అవినీతి, వ్యవస్థల నిర్వీర్యమే కనబడుతోంది. గతంలో ఎన్నడూ ఇలా జరగలేదు. ఏనాడూ ఇన్ని ఇబ్బందులు చూడలేదు. వ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టి.. నిర్వీర్యమైంది. ఇబ్బందులు ఉన్నాయని ఇచ్చిన హామీలను వదిలిపెట్టలేదు. తొలి రోజే ఐదు సంతకాలు పెట్టాను. క్యాబినెట్‌లో పెట్టి నిర్ణయాలు చేసి అమలు చేస్తున్నాం. వైకాపా నేతలు ఐదేళ్లలో ప్రజల భూములు, ఆస్తులు కొట్టేశారు. రికార్డులు తారుమారు చేసి పేదలను అనేక ఇబ్బందులు పెట్టారని చంద్రబాబు మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లు తీసుకొస్తామని చెప్పారు. అట్టడుగు వర్గాలను ఆర్థికంగా, రాజకీయంగా , సామాజికంగా అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. చట్టసభల్లో వెనుకబడిన తరగతుల వారికి 33శాతం రిజర్వేషన్ల కోసం పార్లమెంట్‌లో చట్టం కోసం ప్రయత్నిస్తామని అన్నారు. రాబోయే నామినేటెడ్ పోస్టులోనూ బీసీలకు న్యాయం చేస్తామన్నారు.మెగా డీఎస్సీలో 16347 ఉద్యోగాలు ఇవ్వబోతున్నామని తెలిపారు. ల్యాండ్ అండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేశామని తెలిపారు. ఈనెల 15న 100 అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తున్నామని తెలిపారు. అన్నదానం చేసే దాతలు అన్న క్యాంటీన్లు ఉపయోగించుకోవాలని సూచించారు. యువత నైపుణ్యం పెంచడానికి స్కిల్ సెంటర్లు ప్రారంభిస్తామని అన్నారు. ప్రయత్నాలతో ఆర్థిక అసమానతలు తొలగించడం సాధ్యమేనని అన్నారు. చేనేత కార్మికుల ఆరోగ్య బీమా కోసం రూ.10 కోట్లు మంజూరు చేస్తానని అన్నారు.

# పాదయాత్రలో ప్రజల గుండె చప్పుడు విన్నా





**మీ ఆశీర్వాదంతోనే డిప్యూటీ సీఎంను అయ్యా**
**ఆదిలాబాద్‌ను గుండెల్లో పెట్టి చూసుకుంటా**
**త్వరలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభిస్తాం**
**ఆర్థిక ఇబ్బందులున్నా హామీలు అమలు చేస్తున్నం**
**ప్రతి రూపాయినీ జాగ్రత్తగా ఖర్చు పెడుతున్నం**
**హామీ ఇచ్చినట్టే ధరణి బంగాళాఖాతంలో వేశాం**
**నిరుద్యోగులకోసం జాబ్ క్యాలెండర్ విడుదల చేశాం**
**పిప్రిలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**ఆదిలాబాద్,ఆగస్ట్7(పీపుల్స్ మోటివేషన్):**

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని చెప్పారు. ఆదిలాబాద్ జిల్లా పిప్పిరిలో రూ.20.50 కోట్లతో పలు అభివృద్ధి పనులకు భట్టి విక్రమార్క భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ఎన్నికలకు ముందు తాను ఆదిలాబాద్ జిల్లా పిప్రిలో ప్రారంభించిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చరిత్రాత్మకమని భట్టి విక్రమార్క అన్నారు. ఈ క్రమంలో పిప్రిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు డిప్యూటీ సీఎం భట్టి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇక్కడి ప్రజల ఆశీర్వాదంతోనే తాను 32 రోజుల పాటు పాదయాత్ర చేశానని, ప్రజల గుండె చప్పుడు విన్నానని అన్నారు. రాష్ట్ర ప్రజల సమస్యలు తెలుసుకునేందుక గతంలో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేశాను. గత ఏడాది మార్చి 16న పిప్పిరి నుంచే పీపుల్స్ మార్చ్ ప్రారంభించాను. ఈ ఏడాది మార్చి 16న ఇక్కడే సభ పెట్టాలనుకున్నాం.. కానీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చింది. ఇవాళ జరిగే సభకు చాలా ప్రత్యేకత ఉంది. ఇక్కడి ప్రజల ఆశీర్వాదం వల్లే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. నియోజకవర్గంలో 3,500 ఇళ్లకు తగ్గకుండా ఏడాదిలో 4.50లక్షల ఇళ్లు నిర్మిస్తున్నాం. ఆరోగ్యశ్రీ కింద ఇచ్చే మొత్తాన్ని రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచాం అని భట్టి విక్రమార్క అన్నారు. మీ ఆశీర్వాదంతోనే డిప్యూటీ సీఎంను అయ్యానని భట్టి చెప్పారు. పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలన్నీ గుర్తున్నాయని, వాటిని ఒక్కొక్కటిగా కచ్చితంగా అమలు చేస్తామని చెప్పారు. అప్పుడు చెప్పినట్టుగానే ధరణిని బంగాళాఖాతంలో వేశామని తెలిపారు. ధరణిపై కేబినెట్ సబ్ కమిటీ వేశామని, దానిని సమూలంగా ప్రక్షాళన చేస్తామని వివరించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వెనుకబడిన ప్రాంతం కాదని అన్నారు. ఈ జిల్లాను తాను గుండెల్లో పెట్టి చూసుకుంటానని చెప్పారు. ఆర్థిక ఇబ్బందులున్నా ప్రతి రూపాయిని జాగ్రత్తగా ఖర్చు పెడుతున్నామని,ఆరు గ్యారెంటీల్లో అతి ముఖ్యమైన రుణమాఫీని అమలు చేశామని అన్నారు. నిరుద్యోగులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని చెప్పారు. టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశామని, 8 నెలల్లో 30 వేల కొలువులు భర్తీ చేశామని, అసెంబ్లీ సాక్షిగా జాబ్ క్యాలెండర్ ను కూడా విడుదల చేశామని వివరించారు. ఆడ బిడ్డలకిచ్చిన మాటకోసం మహిళా తల్లులకు మొదటి రోజునే ఫ్రీ బస్ స్కీం ను ప్రారంభించామని చెప్పారు. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తామని భట్టి చెప్పారు. ఇందు కోసం ఒక్కో ఇంటికి రూ. 5 లక్షలు ఇవ్వనున్నట్టు ఆయన వివరించారు. తుమ్మిడి హెట్టి ప్రాజెక్టు ను నిర్మించి తీరుతామని అన్నారు రూ. 45 కోట్లు వెచ్చించి పిప్రి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంను ప్రారంభిస్తామని వివరించారు. కార్యక్రమంలో స్థానిక నేతలు పలువురు పాల్గొన్నారు.

# రాజ్యాంగేతర శక్తులుగా రేవంత్ సోదరులు

**అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనడం దారుణం**
**మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్**

**హైదరాబాద్,ఆగస్ట్7(పీపుల్స్ మోటివేషన్):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ తన సోదరులను తెలంగాణ మీదకు వదిలేశారని.. అతని సోదరులకు ఏ పదవులు లేకున్నా రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. సాక్షాత్తూ అసెంబ్లీ కమిటీ హాల్‌లో రేవంత్ సోదరుడు తిరుపతి రెడ్డి ఏ హోదా లేకున్నా స్పీకర్ దగ్గర వికారాబాద్ రివ్యూ మీటింగ్‌లో పాల్గొన్నారని తెలిపారు. కొడంగల్‌లో తిరుపతి రెడ్డి కల్యాణ లక్ష్మి చెక్కులను పంచుతుంటే తమ జెడ్పీటీసీ మహిపాల్ అడ్డుకున్నారని తెలిపారు. రేవంత్ మరో సోదరుడు కొండల్ రెడ్డికి ఏ హోదా ఉందని అధికారులతో కలిసి ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్నారని ప్రశ్నించారు. రేవంత్ అమెరికా పర్యటనలో స్వచ్ బయోతో రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి కోట్ల ఒప్పందం కుదుర్చుకుందని... ఆ కంపెనీ రేవంత్ మరో సోదరుడు ఎనుముల జగదీశ్ రెడ్డిది అని తెలిపారు. పదిహేను రోజుల క్రితమే ఆ కంపెనీ ఏర్పాటయ్యిందని అన్నారు. అవే కాకుండా రేవంత్ సోదరుల ఆధ్వర్యంలో నాలుగు సంస్థలు ఏర్పాటు అయ్యాయన్నారు. ఈ సంస్థల ద్వారానే రేవంత్ బ్లాక్ మనీని వైట్‌గా మారుస్తున్నారని విమర్శలు గుప్పించారు. ప్రధాన కంపెనిలే కాకుండా రేవంత్ సోదరులు అనేక మైక్రో సంస్థల్లో డైరెక్టర్లుగా ఉన్నారన్నారు. రేవంత్ సోదరులు రియల్టర్లను బెదిరించి విచ్చల విడిగా అవినీతికి పాల్పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ వ్యాఖ్యలు చేశారు.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation
గురువారం । ఆగస్టు । 8 । 2024


# చెన్నూర్‌లో భారీ వర్షం... రైతులకు ఊరట

### పెన్నా నదిలో పెరుగుతున్న నీటి ప్రవాహం

**చెన్నూరు, ఆగస్టు 07 (పీపుల్స్ మోటివేషన్):-**

చెన్నూరు మండల వ్యాప్తంగా మంగళవారం రాత్రి 10 గంటల నుంచి బుధవారం తెల్లవారుజామున ఐదు గంటల వరకు మోస్తారు భారీ వర్షం కురిసింది. చెన్నూరు మండల రెవిన్యూ అధికారులు 29.8. మిల్లీమీటర్లు వర్షపాతం నమోదు చేశారు. రాత్రంతా తేలికపాటి భారీ వర్షం కురవడంతో మండల వ్యాప్తంగా ఖరీఫ్ సాగులో రైతులు సాగుచేసిన మినుము ఇతర పంటలకు వర్షం మేల్ చేకూర్చింది. వర్షం కారణంగా చెన్నూరు లోని భవాని నగర్. కడప కర్నూల్ జాతీయ రహదారిలోని కొత్త రోడ్డు వద్ద రోడ్లలో వర్షపు నీరు నిలిచిపోయింది. దీని కారణంగా ప్రజలు ఇబ్బందులు పడ్డారు. చెన్నూరు వద్ద పెన్నా నది ఉధృతి పెరిగింది. శ్రీశైలం జలాశయం పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ నుంచి వరద నీరు కుందున్నది కి వదలడంతో కుందూ నది నుంచి ఆది నిమ్మాయిపల్లి ఆనకట్ట వద్ద పెన్నా నదిలో చేరడంతో అక్కడ నుంచి చెన్నూరు మీదుగా దిగవనున్న సోమశిల జలాశయం లోకి నీరు పరుగులు పెడుతుంది. ఆది నిమ్మాయిపల్లి ఆనకట్ట వద్ద పెన్నా నదిలో 9 వేల 400 క్యూసెక్కులు వరద నీరు ప్రవహిస్తుండగా కడప కేసీ కెనాల్ కు. చెన్నూరు. బుడ్డాయిపల్లి. ముళ్లపల్లి. కేసి ఉపకాలవలకు 150 క్యూసెక్కుల నీరు కెనాల్ అధికారులు వదులుతున్నారు. చెన్నూరు వద్ద సెంట్రల్ వాటర్ కమిషన్ అధికారులు కొండపేట పెన్నా నది వంతెన పై నుంచి నీటి ప్రవాహాన్ని అంచనా వేస్తున్నారు. అలాగే ఆదినిమాయపల్లి ఆనకట్ట వద్ద నీటి ప్రవాహాన్ని కేసీ కెనాల్ అధికారులు పరిశీలిస్తున్నారు.



# విద్యారంగ సమస్యల పరిష్కరించాలని చలో కలెక్టరేట్

### పీ డీ ఎస్ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్






**నంద్యాల, ఆగస్టు 07 (పీపుల్స్ మోటివేషన్):-**

రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగా సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పవన్, రాంబాబు డిమాండ్ చేశారు. స్థానిక నంద్యాల పట్టణంలో నూనెపల్లె ఫ్లైఓవర్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేయడం జరిగింది. అనంతరం డిఆర్ఓ పద్మజ స్పందించి ఆందోళన కార్యక్రమానికి విచ్చేసి వినతిపత్రం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పీ డీ ఎస్ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు తాండవం చేస్తున్నాయి. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం కూడా పట్టించుకోలేనటువంటి దౌర్భాగ్యస్థితిలో ఉందని అన్నారు. గత ప్రభుత్వం 3,4,5 తరగతుల విలీన ప్రక్రియ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 4500 ప్రాథమిక పాఠశాల మూసి వేశారని దానికి సంబంధించి 84, 85, 117 జీవోలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పాదయాత్రలో నేను అధికారంలోకి వచ్చిన వెంటనే రెడ్ బుక్ లో ఉన్న 117 జీవోను రద్దు చేస్తా అన్నాడు. కానీ ఇంతవరకు రద్దు కాలేదని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని, నాడు నేడు పనులు తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మెడికల్ కళాశాలలో మేనేజ్మెంట్ సీటులో రద్దుచేసి కన్వీనర్ కోట కింద సీట్లు అమలు చేయాలని దాని సంబంధించి జీవో నెంబర్ 107,108 లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు ధరలు అనుగుణంగా మేస్, కాస్మెటిక్ ఛార్జీలు పెంచాలని, సొంత భవనాలు ఏర్పాటు చేయాలని, సన్న బియ్యం పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. పీజీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ దూరం చేసే జీవో 77ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డిగ్రీ విద్యార్థులకు ఆఫ్లైన్లో అడ్మిషన్లు కొనసాగించాలని డిమాండ్ చేశారు. కావున విద్యారంగంలో నెలకొన్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని లేనిపక్షంలో సీఎం కార్యాలయం ముట్టడించడానికి సిద్ధమైతామని సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దస్తగిరి వినయ్ మహేంద్ర వేణు ఆరిఫ్ వెంకట్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ పత్తికొండ నూతన కమిటీ ఎన్నిక

**పత్తికొండ, ఆగస్టు 07 (పీపుల్స్ మోటివేషన్):-**



పత్తికొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ (స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) మండల కమిటీ జనరల్ బడి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ నాయకులు వినోద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రంగప్ప మాట్లాడుతూ పత్తికొండ లో ప్రభుత్వ ఐటిఐ పాలిటెక్నిక్ కళాశాలలు ఏర్పాటు చేయాలని అదేవిధంగా బీసీ మహిళా హాస్టల్ కు సొంత భవనాలు నిర్మించాలని వారు కోరారు పత్తికొండ ప్రాంతంలో విద్యార్థుల సమస్యల పరిష్కారం కోరకు ఈ నూతన కమిటీ పని చేస్తుంది అని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కామ్రేడ్ రవికుమార్, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సురేంద్ర, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు వీరన్న తదితరులు పాల్గొన్నారు. ఎస్ఎఫ్ఐ పత్తికొండ నూతన మండల కమిటీ నీ 19 మందితో ఏర్పాటు చేయడం జరిగింది అధ్యక్ష కార్యదర్శులుగా వివేక్, కోటీశ్వర్ ఉపాధ్యక్షులుగా శంకర్ ఉపేంద్ర కోదండ యాదవ్ లు సహాయ కార్యదర్శులుగా అజయ్ ఆదర్శ్ అనిల్ లు లతో కూడిన నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.

# వేదవతి ప్రాజెక్టును పి.ఎం.కె.సి.వై పథకంలోకి చేర్చండి- ఎం.పి నాగరాజు



**డిల్లీ, ఆగస్టు 07 (పీపుల్స్ మోటివేషన్):-**

కర్నూలు జిల్లాలోని వేదవతి ప్రాజెక్టును ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన పథకం క్రింద చేర్చాలని కేంద్ర జలశక్తి మంత్రి చంద్రకాంత్ రఘునాథ్ పాటిల్ ను కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు కోరారు... ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో కలిసి కేంద్ర మంత్రికి వినతిపత్రం సమర్పించారు.. ఈ సందర్భంగా ఎం.పి నాగరాజు వేదవతి ప్రాజెక్టును పి.ఎం.కె.ఎస్.వై పథకం కింద చేర్చితే ప్రాజెక్టు వేగవంతం అవుతుందని, దీంతో సకాలంలో పూర్తయ్యేలా చూసుకోవచ్చని మంత్రి పాటిల్ కి వివరించారు.. అంతే కాకుండా ఈ ప్రాజెక్టు ద్వారా 80వేల ఎకరాలకు నీరు అందించవచ్చని, దీంతో అధిక సంఖ్యలో రైతులకు లబ్ది చేకూరి వలసలను అరికట్టవచ్చని, దీంతో పాటు కర్నూలు నియోజకవర్గానికి నీరు అందించడంలో వేదవతి ప్రాజెక్టు కీలకంగా మారుతుందని ఆయన కు తెలిపారు.

# ప్రజలకు సురక్షిత నీటిని అందించడమే లక్ష్యం..

### సమస్యల పరిష్కారానికే ఫిర్యాదుల పుస్తకం..
### ఎమ్మెల్యే కే.ఈ.శ్యాం కుమార్



**పత్తికొండ, ఆగస్టు 07 (పీపుల్స్ మోటివేషన్):-**

పత్తికొండ ప్రజలకు సురక్షిత నీటిని అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే కె.ఈ. శ్యాం కుమార్ అన్నారు. మండల పరిధిలోని కొత్తపల్లి మంచినీటి పథకం వద్ద మరమ్మతులు చేస్తున్న ఫిల్టర్ బెడ్ పనులను ఆయన బుధవారం పరిశీలించారు. గత టిడిపి ప్రభుత్వ హయంలో పత్తికొండ పట్టణ తీర్చేందుకు కొత్తపల్లి మంచినీటి పథకం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఈ పథకం ద్వారా వస్తున్న నీరు మురికిగా వస్తున్నాయని టిడిపి కార్యాలయం ఫిర్యాదుల పుస్తకంలో కొందరు నమోదు చేయడం జరిగింది అన్నారు. ఫిర్యాదు పై సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి యుద్ధ ప్రాతిపదికన ఫిల్టర్ బెడ్ మరమ్మతుల పనులు చేపడుతున్నామన్నారు. కొత్తపల్లి రిజర్వాయర్ నుంచి ఇకపై ప్రజలకు సురక్షిత నీరు సరఫరా అవుతుందన్నారు. దీంతోపాటు నలకదొడ్డి మరో ఐదు గ్రామాలకు సురక్షిత నీటి అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. నియోజకవర్గ పరిధిలో అన్ని గ్రామాలకు సురక్షిత నీటిని అందిస్తామని అందుకు సంబంధించి ఆయా గ్రామాల్లో పరిధిలో మంచినీటి పథకాల ఏర్పాటు అంశాలపై దృష్టి సారిస్తున్నామన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే ఫిర్యాదుల పుస్తకం ఏర్పాటు చేశామని సమస్యలు పుస్తకంలో రాస్తే పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఆయనతోపాటు టిడిపి నాయకులు లోకనాథ్, చౌదరి కృష్ణ, గోపాలయ్య, ఆర్డబ్ల్యూఎస్ డీఈఈ మహబూబ్ ఖాన్, పత్తికొండ పంచాయతీ ఈవో నరసింహులు తదితరులు ఉన్నారు.

# ఢిల్లీలో నంద్యాల ఎంపీ డాక్టర్ శబరికి ఘన సన్మానం

### ఢిల్లీ వేదికగా తెలుగు రాష్ట్రాల హక్కులు కాపాడుకుందాం



**డిల్లీ, ఆగస్టు 07 (పీపుల్స్ మోటివేషన్):-**

ఢిల్లీలోని ఆంధ్ర అసోసియేషన్ మంగళవారం రాత్రి ఏర్పాటు చేసిన ఉమ్మడి తెలుగు రాష్ట్రాల యొక్క పార్లమెంట్ సభ్యుల సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ ఆత్మీయ కార్యక్రమంలో ఢిల్లీలోని ఆంధ్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్. బైరెడ్డి శబరి ని ఘనంగా సత్కరించారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల పార్లమెంట్ సభ్యులతో పాల్గొని ఆంధ్ర అసోసియేషన్ వారి ఆతిథ్యాన్ని స్వీకరించడం సంతోషంగా ఉందని, రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి ఇదే స్ఫూర్తితో తెలుగు %పీ% లు ఐక్యంగా ఢిల్లీ కేంద్రంగా పార్లమెంట్ వేదిక ద్వారా రావాల్సిన నిధులు రాబట్టేందుకు కృషి చేద్దామని నంద్యాల %పీ ఐతీ%. బైరెడ్డి శబరి కోరారు. తెలుగు రాష్ట్రాల పార్లమెంట్ సభ్యులను ఒకే వేదికపైకి తెచ్చి సన్మానం చేసిన ఆంధ్ర అసోసియేషన్ నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# క్యాబినెట్ సమావేశంలో పాల్గొన్న మంత్రి టి.జి భరత్




**అమరావతి, ఆగస్టు 07 (పీపుల్స్ మోటివేషన్):-**

వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో బుధవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రి మండలి సమావేశంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు మంత్రి టి.జి భరత్ తెలిపారు.

# విద్యుత్ బిల్లులు వెబ్సైట్ లేదా మొబైల్ యాప్ ద్వారా నెలవారీ బిల్లులు చెల్లించండి



**చెన్నూరు, ఆగస్టు 07 (పీపుల్స్ మోటివేషన్):-**

విద్యుత్ బిల్లులు చెల్లించే గృహ వినియోగదారులు ఏపీఎస్ పిడిసి ఎల్ వెబ్సైట్. మొబైల్ యాప్ ద్వారా నెలవారి బిల్లులు చెల్లించాలని విద్యుత్ శాఖ ప్రకటన జారీ చేసింది. ఈ మేరకు చెన్నూరు విద్యుత్ బిల్లులు చెల్లించే కేంద్రం వద్ద ప్రకటనలు వినియోగదారుల కోసం అంటించారు. రిజర్వు బ్యాంకు ఆదేశాల ప్రకారం యూపీఐ సర్వీస్ ప్రోవైడర్ల అయినా ఫోన్ పే. పేటీఎం. అమెజాన్ పే. గూగుల్ పే. బ్యాంకుల ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లింపులు నిలిపివేస్తూ ప్రకటన జారీ చేశారు. ఏపీఎస్ పి డి సి ఎల్ వెబ్సైట్. మొబైల్ యాప్ ద్వారా డౌన్లోడ్ చేసుకొని విద్యుత్ బిల్లులు చెల్లించాలని విద్యుత్ శాఖ ప్రకటన జారీ చేసింది.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# హొళగుందా మండల ప్రజాపరిషత్ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే విరుపాక్షి





**ఆలూరు, ఆగస్టు 07 (పీపుల్స్ మోటివేషన్):-**

బుధవారం ఆలూరు నియోజకవర్గం హొళగుంద మండల కేంద్రంలో జరిగిన మండల ప్రజా పరిషత్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే విరుపాక్షి హొళగుంద మండలంలో ఉండే ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ఇది ఒక మంచి వేదిక.ముందుగా నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే విరుపాక్షి ని సన్మానించడం జరిగింది ఆ తర్వాత అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు హాజరైరు.ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాకాలం విచ్చేస్తున్న సందర్భంగా ముందుగా గ్రామాలలో అతి సార వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో పరిశుభ్రత ఉండేటట్లు చేయాలని మురికివాడలో శానిటేషన్లు చేసి గ్రామాలు నీటిగా ఉండేటట్లు చూడాలని అదేవిధంగా గ్రామాల్లో ఎక్కడైనా విద్యుత్ స్తంభాలు ప్రమాద స్థాయిలో ఉంటే వాటికి సత్వర చర్యలు ఏర్పాటు చేయాలని అదేవిధంగా గ్రామాల్లో తాగునీటి సమస్య వెంటనే పరిష్కరించాలని ఎక్కడైనా రోడ్లు గుంతల మయంగా ఉంటే మట్టితో పూడ్చాలని తెలపడం జరిగింది.అదేవిధంగా ప్రతి ఒక్క అధికారి ప్రోటోకాల్ పాటించాలి ప్రోటోకాల్ పాటించని యెడల పై అధికారుల దృష్టికి తీసుకుపోయి కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు తరువాత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వాల్మీకి విగ్రహానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ మరియు జడ్పిటిసి ఎంపీడీవో అన్ని గ్రామాల ఎంపీటీసీలు అన్ని గ్రామాల సర్పంచులు అన్ని ప్రభుత్వ శాఖల నుంచి వచ్చిన అధికారులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు వైసీపీ పార్టీకి రాజీనామా

పత్రికా సమావేశంలో వెల్లడి



**పిఠాపురం, ఆగస్టు 07 (పీపుల్స్ మోటివేషన్):-**

పిఠాపురం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు వైసిపి పార్టీకి రాజీనామా చేశారు బుధవారం ఉదయం పత్రిక సమావేశం నిర్వహించి ఆయన వివరాలు వెల్లడించారు ఈ సందర్భంగా ఈ సమావేశంలో మాట్లాడితూ 25 ఏళ్ళు గా పిఠాపురం ప్రజానీకం తో మమేకం అయి ఉన్నాను నా కింద క్యాడర్ కోసమే వైసిపి కి రాజీనామా చేస్తున్నానని మీడియా ముఖంగా వెల్లడించిన మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు. పిఠాపురం ప్రజలు నన్ను రెండుసార్లు ఎమ్మెల్యే గా గెలిపించారు వారికి రుణపడి ఉంటాను. నాకు వెన్నుపోటు రాజకీయాలు తెలియవు అని జగన్ తో నాకు ఎటువంటి ఇబ్బంది లేదు అని అన్నారు. నాకు ఎవరితో ఇబ్బంది లేదు అనేది మీకు తెలుసు అని అనుచరులు తో చర్చించి త్వరలో భవిష్యత్తు పై నిర్ణయం తీసుకుంటాను అని తెలిపారు. పిఠాపురం లోనే ఉంటాను, అందరికీ అండగా నిలుస్తాను. కూటమి పార్టీలతో నుంచి ఆహ్వానం ఉంది. కూటమి పార్టీలో చేరుతాను, ఏ పార్టీ అనేది క్యాడర్ తో కలిసి నిర్ణయం తీసుకుంటాను. పెత్తనం చేయడానికి వెళ్లడం లేదు జనసేన కి, పవన్ కి నా వలన ఉపయోగం ఉన్న సూచనలు చేస్తాను. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సర్పంచులు ఎంపీటీసీలు పట్టణ కౌన్సిలర్లు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ కు ప్రతిభ పాఠశాల విద్యార్థులు ఎంపిక




**పత్తికొండ, ఆగస్టు 07 (పీపుల్స్ మోటివేషన్):-**

రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ కు ప్రతిభ పాఠశాల విద్యార్థులు విజయ్ కుమార్, వీరాంజి ఎంపికైనట్లు కరస్పాండెంట్ వెంకటేశ్వర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి రాణి తెలిపారు.జూలై 28 న కర్నూలులోని సిల్వర్ జూబ్లీ కళాశాలలో జిల్లాస్థాయిలో విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారన్నారు.ఆగస్టు10 న కుప్పంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో వారు పాల్గొంటారని వ్యాయామ ఉపాధ్యాయుడు మక్తుం తెలిపారు.

## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సహకారంతో శ్రీరంగాపురం గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ నంద్యాల సుబ్బమ్మ..

**రుద్రవరం/ నంద్యాల, ఆగస్టు 07 (పీపుల్స్ మోటివేషన్):-**

ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సహకారంతో రుద్రవరం మండలంలోని శ్రీరంగాపురం గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించారు. బుధవారం గ్రామ సర్పంచ్ నంద్యాల సుబ్బమ్మ, టిడిపి నాయకుడు మాజీ సర్పంచ్ నంద్యాల నారాయణరెడ్డి మాట్లాడుతూ నంద్యాల డిపో నుంచి మహదేవపురం ,కోటకొండ, ఎల్లా వత్తుల ,కే కొత్తూరు టీ కొట్టాల, గ్రామాల ప్రజల సౌకర్యం కోసము ఎమ్మెల్యే బస్సు సౌకర్యం కల్పించారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అలాగే బస్సు సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.




## కనుమరుగవు తున్నవ్యవసాయ భూములు!.

పుట్టగొడుగుల్లా వెలుస్తున్న రియల్ ఎస్టేట్ వెంచర్లు, ప్లాట్లు.



**డోన్, ఆగస్టు 07 (పీపుల్స్ మోటివేషన్):-**

నంద్యాల జిల్లాలో అనుమతులు లేకుండానే విచ్చలవిడిగా వ్యవసాయ చేసి వ్యవసాయేతర భూములుగా మార్చాలి. కాని ఇక్కడ మాత్రం ఆ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు లేఅవుట్లుగా మార్చేస్తున్నారు. పరిస్థితికి విరుద్ధంగా ఉంది. ఈ విషయం రెవెన్యూ, పంచాయతీ, పట్టణ దీంతో వ్యవసాయ భూములు కనుమరుగౌతున్నాయి, ఇటివల ప్యాపిలి ప్రణాళిక అధికారులకు తెలిసినా రియల్ వ్యాపారుల మాముళ్ల మత్తులో నియోజకవర్గంలో పుట్టగొడుగుల్లా రియల్ ఎస్టేట్ వెంచర్లు, ప్లాట్లు వేస్తున్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. అలాగే డోన్, ప్యాపిలి మండలాలలో వెంచర్లు వెలుస్తున్నా సంబంధిత శాఖల అధికారులు నిద్రావస్థలో ఉన్నారా ?, లేక నటిస్తున్నారా?. అనుమతులు లేకుండానే విచ్చలవిడిగా లేఅవుట్లు, ఇరువైపుల అనుమతులు లేకుండానే అక్రమ లేఅవుట్లు వెలుస్తున్నాయి. నాలా కన్వర్షన్ లేకుండానే రియల్ వ్యాపారులు ప్లాట్లుగా మార్చేస్తున్నారు.ప్రభుత్వం నకు మున్సిపల్, పంచాయతీ ఎటువంటి పన్నులు చెల్లించకుండానే మార్పులు, చేర్పులు, ప్రభుత్వ చట్టాలను తీసుకువచ్చినప్పటికీ రియల్ వ్యాపారులు మాత్రం అక్రమ ఆదాయానికి పెద్దమొత్తంలో అక్రమార్కులు గండికొడుతున్నారు. వెంచర్లను చేపడుతూ ప్లాట్లను విక్రయిస్తున్నారు. వ్యాపారులు ఎలాంటి పర్మిషన్ తీసుకోకుండా మామూళ్ల మత్తులో పట్టించుకోని సంబంధిత శాఖల అధికారులు!!. అనుమతులు లేకుండానే వ్యవసాయ భూములను, ప్రభుత్వ బూములను ప్లాట్లుగా మార్చేసి ఇంటి స్థలాలను కొనుగోలు చేయాలని భావిస్తున్న మధ్యతరగతి ప్రజలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇక్కడ విషయం ఏంటంటే ఆశను రియల్ వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. కాసులకు రెవెన్యూ, పంచాయితీ, మున్సిపాలిటీ, పట్టణ ప్రణాళికశాఖల అధికారులకే కక్కుర్తిపడి నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. నిబంధనల ప్రకారం అక్రమ లేఅవుట్లపై చర్యలు తీసుకునే అధికారం ఉంటుంది. కానీ వారు నాలా పన్ను చెల్లించిన తర్వాతనే వ్యవసాయ భూములను లేఅవుట్లు స్పందించక పోవడం పలు విమర్శలకు తావిస్తోంది.అని ప్రజలు గుసగుసలు ఆడుతున్నారు.

## జిల్లాలో చిరుతపులి సంచారం కలకలం

పశువుపై దాడి చేసినట్లు గుర్తింపు

**నిజామాబాద్,ఆగస్ట్7(పీపుల్స్ మోటివేషన్):**

నిజామాబాద్ జిల్లాలో చిరుతపులి సంచారం కలకలం రేపింది. డిచ్‌పల్లి మడలం యానంపల్లిలో గతరాత్రి రైతుకు చెందిన పశువులపై దాడి చేసి చంపింది. గమనించిన స్థానికులు అటవీ శాఖ అధికారులకు సమాచారమిచ్చారు. వెంటనే స్పందించిన అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించి చిరుత దాడి చేసినట్లు నిర్ధారించారు. చిరుతపులి సంచరించడంపై పరిసర ప్రాంతాల్లోని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. కాగా, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందొద్దని, రాత్రి వ్యవసాయ బావుల వద్దకు వెళ్లొద్దని, వెళ్లాల్సి వస్తే వెంట కర్రలు తీసుకుని వెళ్లాలని అటవీ శాఖ అధికారులు సూచించారు. సిబ్బందితో నిఘా పెట్టామని, చిరుతను పట్టుకునేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. చిరుతపుల్లి ఎప్పుడు ఎవరిపై దాడి చేస్తుందేమోనని ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.

## జిల్లా అభివృద్ధికి వేగవంత చర్యలు తీసుకోండి

వందరోజుల ప్రణాళిక లక్ష్యాలు ఇవ్వండి

జిల్లా అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా



**నంద్యాల, ఆగస్టు 07 (పీపుల్స్ మోటివేషన్):-**

ప్రజల కోసం పనిచేస్తున్నాం... ప్రజలు కట్టే పన్నులతో జీతాలు చేసుకుంటున్నాం... ప్రతి జిల్లా అధికారి బాధ్యతాయుతంగా పనిచేసే జిల్లా అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో 100 రోజుల ప్రణాళికలో భాగంగా వైద్య ఆరోగ్యము, సంక్షేమం, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, రెవెన్యూ, ఉపాధి హామీ టూరిజం తదితర శాఖలపై అధికారులతో సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాధికారులు ప్రజా ఫిర్యాదులను వినయంగా స్వీకరించడంతో పాటు నాణ్యతతో పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని జవాబుదారీతనంతో పని చేయాలన్నారు. వారంలో మూడు లేదా నాలుగు రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించి జిల్లా అభివృద్ధికి అవసరమయ్యే చర్యలను వేగవంతంగా తీసుకోవాలన్నారు. వందరోజుల్లో చేయగలిగే పనులకు ప్రణాళిక రచన ప్రతిపాదనలు ఇచ్చి... ఆ మేరకు పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. జిల్లా అధికారులు వచ్చామా... వెళ్ళామా అన్న రీతిలో కాకుండా నాయకత్వ లక్షణాలు అందిపుచ్చుకొని టైం మేనేజ్మెంట్ ప్రకారం పనులు చేసుకోగలిగే స్థితిలో ఉండాలన్నారు. 100 రోజుల్లో చేయగలిగేవి, సంవత్సర కాలంలో చేయగలిగేవి, ఐదు సంవత్సరాల్లో ఏం చేయగల్గుతామనే అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో నంద్యాల జిల్లా మొదటి స్థానాల్లో నిలిపేందు అధికారులు కృషి చేయాలన్నారు. జిల్లాలో సెక్స్ రేషియో, కాల్ సెంటర్, ఫీడర్ అంబులెన్స్, రక్తహీనత నివారణ, ప్రాథమిక సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో మెనూ ప్రకారం పేషెంట్లకు ఆహార పదార్థాల పంపిణీ తదితర అంశాలను వందరోజుల ప్రణాళికలో పొందుపరచాలని డి ఎం హెచ్ ఓ, డి సి హెచ్ లను ఆదేశించారు. ఎన్టీఆర్ వైద్య సేవలు పూర్తిస్థాయి అమల్లోకి రావాలన్నారు. రోడ్డపై పడ్డ గుంతలను పూడ్చేందుకు వందరోజుల ప్రణాళికలో తీసుకొని పూర్తి చేయాలని ఆర్ అండ్ బి ఎస్ఈని కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు కనెక్టివిటీ లేని ఏడు గ్రామాలకు తక్షణం రోడ్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ ఎస్ఈని ఆమె ఆదేశించారు. పుణ్యక్షేత్రాలను అనుసంధానం చేసేలా టూరిజం సర్క్యూట్ ను సిద్ధం చేయాలని టూరిజం అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్వో ఏ పద్మజ అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
గురువారం | ఆగస్టు | 8 | 2024


# సభ్యత్వాల్లో అదరగొట్టిన జనసేన..

**అమరావతి, ఆగస్టు 07 (పీపుల్స్ మోటివేషన్):-**

జనసేన పార్టీలో అధికార జోష్.. సభ్యత్వ నమోదుకు ఊహించని రీతిలో స్పందన.. టార్గెట్కు డబుల్ మెంబర్షిప్స్.. ఎస్.. జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం రికార్డను బ్రేక్ చేసింది. పార్టీ సభ్యత్వాలు గతేడాది కంటే రెట్టింపు కావడంతో జనసేన పార్టీ శ్రేణుల్లో జోష్ నెలకొంది. ఇంతకీ.. జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆకట్టుకున్న అంశాలేంటి?.. ఏ పార్టీకైనా క్యాడరే బలం.. ఇది వంద శాతం కరెక్ట్.. అవును.. క్యాడర్ బలంగా ఉంటేనే పార్టీలు మనుగడ సాధించగల్గుతాయి. ఈ మాట జనసేన పార్టీకి సరిగ్గా ఘాటవుతుంది. ఎందుకంటే.. ఎవరు అవునన్నా.. కాదన్నా.. నిన్నమొన్నటి వరకు జనసేన పార్టీకి బలమైన కార్యకర్తలే లేరు.. కేవలం.. సానుభూతిపరులు, ఫ్యాన్స్ తోనే పదేళ్లుగా రాజకీయాల్లో నెట్టుకుంటూ వస్తోంది. కానీ.. మొన్నటి ఎన్నికల్లో కూటమి ఘనవిజయం సాధించడం.. జనసేన 100 పర్సెంట్ స్ట్రైక్ రేట్తో రికార్డ్ సృష్టించడంతో ఆ పార్టీలో జోష్ నెలకొంది. సరిగ్గా ఇలాంటి సమయంలో.. క్యాడర్ పెంచుకునేందుకు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. గెలుపు జోష్ను కంటిన్యూ చేసేందుకు ఏమాత్రం గ్యాప్ తీసుకోకుండా జనసేన సభ్యత్వ నమోదుకు శ్రీకారం చుట్టింది. అధికార భాగస్వామ్యంలో ఉన్న జనసేన.. పార్టీ బలోపేతానికి కీలకమైన అడుగులు వేస్తుంది. దానిలో భాగంగానే.. ఏపీ వ్యాప్తంగా సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లింది. గత నెల 18 నుంచి.. ఆగస్టు 5వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టింది. దాంతో.. జనసేన పార్టీ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా.. ఈ సంవత్సరం 10 లక్షల పైగా సభ్యత్వాలు నమోదయ్యాయి. నిజానికి.. తొలుత జూలై18 నుంచి 28వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించగా.. అప్పటికే 10లక్షల సభ్యత్వాలు దాటడంతో మరో వారం పాటు గడువు పెంచింది. దాంతో.. రెండు వారాల్లోనే 13 నుంచి 14లక్షల వరకు సభ్యత్వాలు నమోదు



అయినట్లు జనసేన అంచా వేస్తోంది. గత ఏడాది నెల రోజుల వ్యవధిలో కేవలం 5,40,000 మాత్రమే సభ్యత్వాలు నమోదు కాగా.. ఈ ఏడాది దానికి రెండింతలు అధికంగా రికార్డ్ అవడంతో జనసేన పార్టీలో మెంబర్షిప్ జోష్ నెలకొంది. ఇదిలావుంటే.. ఏపీలో అనేకమంది నేతలు, కార్యకర్తలు జనసేన వైపు చూస్తున్నట్లు ఆ పార్టీ నేతలు చెప్తున్నారు. దానికి తగ్గట్లే.. గ్రామ, మండల, రాష్ట్రస్థాయిల్లో భారీ ఎత్తున జనసేనలోకి జాయినింగ్లు కొనసాగుతున్నాయంటున్నారు. జనసేన హిస్టరీలో ఇప్పటివరకు మూడు దఫాలుగా సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయగా.. ఇప్పుడు అధికార భాగస్వామ్యంలోకి వచ్చిన తర్వాత ఫోర్త్ ఫేజ్ మెంబర్ షిప్ ప్రోగ్రామ్ చేపట్టింది. అదేసమయంలో.. క్యాడర్ నిర్మాణం, పార్టీ బలోపేతం, కొత్త కమిటీలు, పాత నాయకత్వానికి భరోసా ఇస్తూనే.. కొత్త నాయకత్వాన్ని ఆహ్వానిస్తోంది. భవిష్యత్లో జనసేనను సంస్థాగతంగా మరింత బలోపేతం చేసేలా పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తూ కొత్తవారిని స్వాగతిస్తూ సభ్యత్వ కార్యక్రమం నిర్వహించింది. ఫలితంగా.. ప్రతి నియోజకవర్గంలోనూ ఇన్చార్జ్లు, పార్టీ నేతలు, కార్యకర్తలు సభ్యత్వ నమోదుపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఇదంతా ఒక ఎత్తయితే.. సభ్యత్వ నమోదులో జనసేన పార్టీ తీసుకున్న వినూత్న నిర్ణయం మరో ఎత్తు అని చెప్పొచ్చు. ఇప్పుడే జనసేనకు బూస్టప్ మారింది. ఇతర పార్టీలకు భిన్నంగా క్రియాశీలక సభ్యత్వం తీసుకున్నవారికి 500 రూపాయలతో బీమా కల్పిస్తోంది జనసేన. ప్రమాదవశాత్తు ఎవరైనా చనిపోతే క్రియాశీలక సభ్యత్వం ఉన్న కుటుంబాలకు ఐదు లక్షల బీమా చెక్కులు అందజేస్తోంది. ఇప్పటికే 20 కోట్ల రూపాయలకు పైగా విలువైన చెక్కులను వందలాదిమంది క్రియాశీలక సభ్యుల ఫ్యామిలీలకు అందించడంతో జనసేనకు విస్తృత ప్రచారం లభించింది. మిగతా పార్టీల్లో సభ్యత్వాలు ఉన్నప్పటికీ.. ఎలాంటి ప్రయోజనం లేని కారణంగా అనేకమంది ఈసారి జనసేన వైపు మొగ్గు చూపారు. చిన్నచిన్న పనులు చేసుకునేవారి నుంచి.. డ్రైవర్లు, పైస్థాయి ఉద్యోగుల వరకు అనేకమంది ఫ్యామిలీలకు ఫ్యామిలీలే జనసేన సభ్యత్వం తీసుకున్నారు. దాంతో.. గతేడాది కంటే డబుల్ సభ్యత్వాలు నమోదయ్యాయి. మొత్తంగా.. అధికారంలో భాగస్వామ్యం, కార్యకర్తలకు ఇస్తోన్న భరోసా, బీమా బెనిఫిట్స్.. లాంటి అంశాలు జనసేన సభ్యత్వ నమోదులో డబుల్ జోష్ నింపాయి.

# ఇష్టానుసారంగా ఫర్టిలైజర్స్ దుకాణాలు






**రైతుల నడ్డి విరుస్తున్న యాజమాన్యాలు**
**ధరల పట్టికలో ఖాళీగా దర్శనం**
**అధికారుల పర్యవేక్షణ లోపం**
**చోద్యం చూస్తున్న అధికారులు**
**అగ్రహం వ్యక్తం చేస్తున్న రైతన్నలు**
**పై స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలోసందర్శించి కాపాడాలని కోరుతున్నారు**

**డోన్, ఆగస్టు 07 (పీపుల్స్ మోటివేషన్):-**

ముందుచూస్తే నుయ్యి.. వెనక చూస్తే గొయ్యి అనే పరిస్థితి లో ఉన్నామని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఎరువులపై నిలువు దోపిడీ, అధిక ధరలు వలన ఫర్టిలైజర్స్ షాపుల ఆగడాలను భరించలేకపోతు న్నామని రైతులు కన్నీటి పర్వతంగా విలపిస్తు న్నారు. భారతదేశంలో అధిక శాతం జనాభా రైతాంగం పై ఆధారపడి జీవిస్తున్నారు. రైతే రాజు అని పిలవబడే భారతదేశంలో ఎక్కువ శాతం నిరక్షరాస్యులు ఉన్నారు. ఇక వివరాల్లోకి వెళితే డోన్, ప్యాపిలి మండలాలలో ప్రత్తి, టమోటా, ఉల్లి, మిరప, ఆముదం, వేరుశనగ పంటల పైనే ఆధారపడి లాభమో నష్టమో తెలియక ప్రతి సంవత్సరం లక్షలు వెచ్చించి బడా రైతుల వద్ద నుండి భూమిని గుత్తు లేదా కౌలుకు సాగు చేసుకుంటారు. ఈ నేపథ్యంలో ముందస్తు గుత్తులు కట్టడంతో ఖజానా మొత్తం ఖాళీ. ఇక పెట్టుబడు లకు అనగా విత్తనాలు, ఎరువులు, నీళ్ల మందులు ఇలా పంట చేతికి వచ్చేవరకు ఒకే ఫర్టిలైజర్స్ ను నమ్ముకుంటారు. ఇదే అదునుగా చేసుకున్న కొంతమంది ఫర్టిలైజర్స్ యజమానులు వారికి ఇష్టం వచ్చిన కంపెనీలను అందుబాటు ఉంచు తారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇలా వేరే ఫర్టిలైజర్స్ కు వెళ్లి డబ్బు పెట్టి తెచ్చుకోలేని కొంతమంది రైతులు ఒకే షాపుని నమ్ముకుని ఆ యజమాని ఇచ్చిన మందులు బాగా పనిచేస్తుంది అంటూ ఆయన మాటే వేదం గా భావించడం పరిపాటిగా మారింది. ఇక ఆ రైతు అక్కడి నుండి సంతోషంగా వస్తాడు కానీ, పంటకు పిచికారి చేసిన కొన్ని రోజులకు ఆ మందు పని చేయలేదంటూ చెప్పడంతో మరో కంపెనీ ఉంది. ఇది బాగా పనిచేస్తుంది తీసుకెళ్ళు అంటూ ఎటువంటి అర్హత అవగాహన, అనుభవం లేకుండానే రైతులకు చీడపురుగు నివారణకై ఇవ్వాల్సిన మందులు ఇవ్వకుండా తమకు ఇష్టం వచ్చినట్లు రైతులకు మాయమాటలు చెప్పి అధిక లాభాల కోసం కక్కుర్తి పడి తమ షాపులో ఉన్న పెస్టిసైడ్స్ మందులను రైతులకు అంటబెట్టి రైతులను నిలువునా మోసం చేస్తున్నారని రైతుల్లో గుస గుసలు వినిపిస్తున్నాయి. నిస్వార్థంగా భూమిని నమ్ముకుని చమటను ధారపోసి పంటలు పండించి అన్నం పెడుతున్న రైతులకు ఎవరైనా రుణపడి ఉండాల్సిందే. కానీ దానికి విరుద్ధంగా కొంతమంది ఫర్టిలైజర్స్ యాజమాన్యాలు మాత్రం రైతుల నడ్డి విరుస్తున్నారు. ఫర్టిలైజర్స్ షాప్ యజమాన్యులు వారి స్వలాభాల కోసం రైతుల జీవితాల్లోచెలగాటమాడుతున్నారని రైతులుఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సొమ్ము ఒకరిది సోకు ఒకరిది అన్నట్టుగా లైసెన్సులు ఒకడిది, లాభాలు మరొకరిది అని ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి ఆ షాపుల్లో నిల్వ ఉన్న సరుకుల వివరాల పట్టిక ఒక గోడకు నల్ల కలర్ తో పేయింట్ వేయించి అందులో వైట్ పెయింట్ అక్షరాలతో తూ తూ మంత్రం గా ఒక పట్టిక, తూకం స్కేలు మిషన్ ఈ పాస్ మిషన్ ఇలా నిబంధనల ప్రకారం ఉండాల్సిన సామాగ్రి ప్రాచీన కాలం నాటి విగ్రహాలు లా దర్శనమిస్తాయి. వాటిని రైతుకు ఇచ్చు సమయంలో ఉపయోగించిన దాఖలాలు లేవని సమాచారం. ఇదిలా ఉంటే ఆ షాపుల్లో జరుగు లావాదేవీలను ఒక సరైన పద్ధతిలో రిజిస్టర్ బుక్కులోపొందపరచవలసి ఉంటుంది . కానీ కొంతమంది యాజమాన్యులు రెండు రిజిస్టర్లలో పొందుపరుస్తారు, ఒకటి నిబంధనల ప్రకారంతనిఖీలలో భాగంగా వచ్చిన అధికారులకు చూపించడానికి ఒక రిజిస్టర్, మరొక రిజిస్టర్ లో వారి పద్ధతిలో ధరలను, రైతులకు అప్పుల రూపంలో ఇచ్చిన అసలు, వడ్డీ లు పొందుపరిచి ఇలా రెండు రిజిస్టర్లను కొంతమంది యాజమా న్యాలు వాడుతున్నారని పలువురిలో చర్చనీయం సంగా మారింది. ఇలాంటి వారిపై నిఘా ఉంచి చర్యలు తీసుకోవలసిన అధికారులు వారిచ్చిన ముడుపులతో కాలయాపన గడుపుతూ నిమ్మకు నిరెత్తినట్లుగా వ్యవహరిస్తు న్నారని రైతులు ఆరోపి స్తున్నారు. ఇలా కారణాలు ఏవైనా అధికారుల పర్యవేక్షణ లోపమే కారణం అంటున్నారు. రైతు లకు అసలైన సీజన్ మొదలైనది కాబట్టి పై స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి నిజ నిజాలు నిగ్గు తేల్చి, అలాంటి వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుని కాపాడాలని రైతుల కోరుచున్నారు. మరింతపూర్తిసమాచారంతో మరో కథనంతో పీపుల్స్ మోటివేషన్ దినపత్రిక మీ ముందుకు తెస్తుంది.

## కురువ పార్వతి ఆత్మహత్యపై పూర్తి విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలి




**ఆలూరు/హొలుగుంద, ఆగస్టు 07 (పీపుల్స్ మోటివేషన్):-**

మంత్రాలయం నియోజకవర్గంలోని మాధవరం పరిధిలోని రచ్చుమర్రి గ్రామ సమీపంలో ఉన్న మోడల్ స్కూల్ బాలికల హాస్టల్లో సుంకేశ్వరి గ్రామానికి చెందిన 10వ తరగతి చదువుతున్న కురువ పార్వతి ఆత్మహత్యకు గల కారకులను గుర్తించి కఠినంగా శిక్షించాలని ఆలూరు తాలూకా మదాసి%డ%మదారి కురువ సంఘం కన్వీనర్ కౌడికే రాజు, ప్రధాన కార్యదర్శి పెద్దహ్యాట మల్లయ్య డిమాండ్ చేశారు అదే విధంగా విలేకరులు సమావేశంలో వీరు మాట్లాడుతూ విధ్యార్థిని ఆత్మహత్య చేసుకుందా లేక ఎవరైనా హత్యచేశారా అన్నకోణంలో అధికారులు విచారణ చేయాలన్నారు. విచారణలో దోషులుగా తేలినవారిని కఠినంగా శిక్షించాలన్నారు.అలాగే విద్యార్థి పార్వతి కుటుంబానికి 20 లక్షలు పరిహారం ఇవ్వాలని అదేవిధంగా కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాలూకా కమిటీ సభ్యులు మండల కమిటీ సభ్యులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## స్వచ్ఛత పచ్చదనం కార్యక్రమంలో భాగంగా అదనపు కలెక్టర్ పర్యటన

**వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్**
**పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి మొక్కలుఎక్కువగా నాటి రక్షించాలి**





**పెబ్బేరు, ఆగస్టు 07 (పీపుల్స్ మోటివేషన్):-**


స్వచ్ఛత,పచ్చదనం కార్యక్రమంలో భాగంగా బుధవారం అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్, పెబ్బేర్ పట్టణ మండల పరిధిలో పర్యటించి కార్యక్రమాలను పర్యవేక్షించారు. ముందుగా అయ్యవారిపల్లి లో స్వచ్ఛత,పచ్చదనం కార్యక్రమాలను పర్యవేక్షించి, మొక్కలు బాగా నాటాలని సూచించారు. అంగన్వాడి కేంద్రంలో విద్యార్థులతో ముచ్చటించడం, అదేవిధంగా మున్సిపాలిటీలో అంబేద్కర్ పార్క్ దగ్గర, చెత్త తొలగింపు పనులను చూడడం జరిగింది. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను సూచనలు ఇచ్చారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వాల్ పెయింటింగ్ పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మున్సిపల్ కమిషనర్, ఆదిశేషు, అధికారులు ఎంపీడీవో, ఎంపీవో, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation



# టోల్ ట్యాక్స్ విషయంలో కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీ వీడియో వైరల్..

న్యూఢిల్లీ: ఇటీవల సోషల్ మీడియా వినియోగం పెరగడంతో ప్రతి వార్త చాలా వేగంగా జనబాహుళ్యంలోకి వెళ్లిపోతుంది. నిజానిజాలు తెలియకుండానే ఆ వార్త అందరికీ చేరుతుంది. తాజాగా కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరి పార్లమెంట్‌లో మాట్లాడుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. టోల్ బూత్‌కు 60 కిలో మీటర్ల మీ పరిధిలో నివసించే ప్రజలు కేవలం వారి ఆధార్ కార్డు చూపడం ద్వారా ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేకుండా టోల్ గేట్ దాటవచ్చంటూ వీడియో వైరల్ అయ్యింది. ఆ వీడియోలో కేంద్ర మంత్రి గడ్కరీ మాట్లాడుతూ ఆధార్ కార్డు ఆధారంగా టోల్ పాస్ మంజూరు చేస్తారని, పేర్కొన్నారు. 60 కిలో మీటర్లలోపు ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చని సూచించారు. మూడు నెలల్లో ఈ విధానం పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. అయితే ఆ వీడియో నిజమా? కాదా? వంటి విషయాలను ఓ సారి తెలుసుకుందాం. అయితే కొంత మంది ఔత్సాహికులు గూగుల్ ఓపెన్ సెర్చ్ ఉపయోగించి ఈ వీడియో నిజమా? కాదా? అని వివిధ వెబ్‌సైట్‌లు, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లను పరిశీలించారు. అయితే వైరల్ అవుతున్న వీడియో నితిన్ గడ్కరీ 2022 నాటిదని గుర్తించారు. అలాగే ఆయన ప్రసంగంలో ఒకరి ఇంటి నుంచి 60 కి.మీ లోపు ఉన్న టోల్ ప్లాజాలకు టోల్‌లను మాఫీ చేస్తామని ప్రకటించలేదు. ముఖ్యంగా వైరల్ వీడియో నుండి కీఫ్రేమ్‌లలో రివర్స్ ఇమేజ్ సెర్చ్ చేస్తే జాతీయ రహదారిపై 60 కిలోమీటర్ల పరిధిలోపు టోల్ ప్లాజా ఉంటే మూసేస్తామని చెప్పారు. వైరల్ అవుతున్న వీడియోలో కూడా గడ్కరీ అదే మాట చెప్పడం వినవచ్చు. ఇదే విషయాన్ని ఎన్‌హెచ్‌ఏఐ కూడా వెబ్‌సైట్‌లో కూడా రెండు టోల్ బూత్‌ల మధ్య దూరం 60 కి.మీ కంటే ఎక్కువ ఉండాలని పేర్కొంది. దూరదర్శన్ అధికారిక యూట్యూబ్ ఛానెల్‌లో మార్చి 22, 2022న అప్‌లోడ్ చేసిన పూర్తి వీడియో మార్ఫ్ చేశారని నిపుణులు చెబుతున్నారు. గడ్కరీ టోల్ ప్లాజాల సమీపంలోని నివాసితులకు ఆధార్ కార్డ్‌ల ద్వారా పాస్‌లను అందించడం గురించి చర్చించారు, కానీ ఒకరి ఇంటి నుండి 60 కి.మీ లోపు టోల్‌లను మాఫీ చేయడం గురించి ప్రస్తావించలేదు. కాబట్టి ప్రజలు ఇలాంటి తప్పుడు వీడియోలపై జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.





# తగ్గిన బంగారం ధర



న్యూఢిల్లీ : బంగారం ధరలు భారీగా తగ్గాయి. మంగళవారం ఢిల్లీలో 24 క్యారెట్ 10 గ్రాముల రేటు రూ.1,100 దిగి రూ.71,700 వద్ద నిలిచింది. నగల వర్తకులు, రిటైల్ కొనుగోలుదారుల నుంచి డిమాండ్ అంతంతమాత్రంగా ఉండటం వల్లే రేట్లు తగ్గినట్టు మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఇక ఆభరణాల పుత్తడి రేట్లూ దిగువముఖం పట్టాయి. 22 క్యారెట్ తులం విలువ రూ.71,350గా నమోదైంది. క్రితంతో చూస్తే రూ.1,100 దిగొచ్చింది. అంతకుముందు ఇది రూ.72,450గా ఉన్నది. ఇదిలావుంటే హైదరాబాద్ మార్కెట్‌లో 24 క్యారెట్ 10 గ్రాములు రూ. 71,500గా ఉన్నాయి. బంగారం ధరలకుతోడు వెండి రేట్లూ తగ్గుతున్నాయి. మంగళవారం కిలో ధర రూ.2,200 దిగింది. రూ.82,000గా ఉన్నది. అయితే గత నాలుగు రోజుల్లో రేట్లు రూ.4,200 తగ్గినట్టు అఖిల భారత సరఫ సంఘం చెప్తున్నది. రిటైల్ కస్టమర్లతోపాటు ఇండస్ట్రీ వర్గాల నుంచి వెండికి ఆదరణ తగ్గిందని ట్రేడర్లు అంటున్నారు. అందుకే ధరలు క్రమేణా దిగివస్తున్నాయని పేర్కొంటున్నారు. గ్లోబల్ మార్కెట్‌లోనూ రేట్లు పడిపోయాయి. ఈ ఒక్కరోజే ఔన్సు గోల్డ్ ధర ఏకంగా 20 డాలర్లు తగ్గడం గమనార్హం. దీంతో 2,409 డాలర్లుగా ఉన్నది. వెండి ధర 26.94 డాలర్లుగా ఉన్నది. ఫ్యూచర్ మార్కెట్‌లో నెలకొన్న ఒడిదొడుకులతోనే ధరలు తగ్గుతున్నాయని ట్రేడింగ్ వర్గాలు చెప్తున్నాయి. దీంతో అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు.. భారతీయ మార్కెట్‌పైనా ప్రభావం చూపుతున్నాయి. స్టాక్ మార్కెట్లు గత మూడు రోజులుగా నష్టాలకే పరిమితమవుతున్నాయి. ప్రతికూల పరిణామాలు ఇందుకు కారణంగా నిలుస్తుండగా.. మదుపరులు పెట్టుబడుల ఉపసంహారణలకు దిగుతున్నారు.

# రీఛార్జ్ ధరలు మళ్లీ పెరగనున్నాయా?




ఎప్పటికప్పుడు కొత్త నిర్ణయాలు తీసుకుంటుంది. అయితే ఇప్పుడు దీని వల్ల టెలికాం కంపెనీలు నష్టపోవాల్సి వస్తోంది. ఇప్పుడు ఇలాంటి నిర్ణయాల వల్ల టెలికాం కంపెనీల ఆందోళన మరింత పెరిగింది. వీటన్నింటిని ఎదుర్కొనేందుకు కంపెనీలు కూడా ప్రణాళిక రూపొందించాయి. ఈ రోజు మేము టెలికాం కంపెనీల కొత్త నియమాలు, భవిష్యత్తు ప్రణాళికల గురించి తెలుసుకుందాం. దీంతో పాటు బీఎస్ఎన్ఎల్ 5+కి సంబంధించిన ముఖ్యమైన సమాచారాన్ని తెలుసుకుందాం. అసలే ఒకవైపు ట్రాయ్ కొత్త రూల్స్ ని అమలులోకి తెస్తూనే మరోవైపు దూచీ 5+ ప్రవేశానికి సంబంధించిన టెలికాం ప్రొవైడర్ల ఆందోళనను పెంచాయి. ఇప్పుడు ఈ ఆందోళన కేంద్ర ప్రభుత్వం వద్దకు వెళ్లనుంది. ఎందుకంటే ఇలాంటి సమస్యలను ఎదుర్కొనేందుకు కంపెనీలు కేంద్ర ప్రభుత్వం తలుపు తట్టాలని నిర్ణయించుకున్నాయి. దీనికి సంబంధించి కొత్త నివేదిక కూడా వచ్చింది. కంపెనీలు త్వరలో కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియాను కలవవచ్చని ఈ నివేదికలో పేర్కొన్నారు. దీనికి సంబంధించిన సమాచారం కూడా ఆయా కంపెనీలు ఇచ్చాయి. అయితే ఇదే జరిగితే మొబైల్ వినియోగదారులపై కూడా ప్రత్యక్ష ప్రభావం పడబోతోందని, దీంతో ఇబ్బందులు వచ్చే అవకాశాలున్నాయని స్పష్టం చేస్తున్నాయి. ట్రాయ్ కొత్త నిబంధన టెలికాం ప్రొవైడర్లపై భారం పడవచ్చు. నెట్‌వర్క్ ధరను కూడా పెంచవచ్చు. ఈ విషయంపై కంపెనీల ప్రతినిధులు త్వరలో కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియాను కలవవచ్చని జు నివేదిక పేర్కొంది. ఇలాంటి ఆర్థిక వ్యవస్థలో ఇలాంటి కఠినమైన నిబంధనలు ఏ దేశంలోనూ లేవని కంపెనీలు చెబుతున్నాయి. ఇది టెలికాం పరిశ్రమను కూడా ప్రభావితం చేస్తుంది. వినియోగదారులకు ఇచ్చే ప్రయోజనాలు కూడా తగ్గవచ్చు. సేవల నాణ్యతను కొలవడానికి ట్రాయ్ కొత్త ప్రమాణాలను అమలు చేసింది. అక్టోబర్ 1 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి రానుంది. ఇందులో టెలికాం కంపెనీల నెట్ వర్క్ కు చెక్ పెట్టనుంది. ఈ నిర్ణయం తర్వాత టెలికాం కంపెనీలకు చాలా కఠినమైన నిబంధనలు అమలు అవుతున్నాయి. నెట్‌వర్క్ అంతరాయం ఏర్పడితే జరిమానా మొత్తం రెట్టింపు చేసింది ట్రాయ్. అయితే, ఇందులో కొన్ని నియమాలు ఉన్నాయి. వరుసగా 24 గంటల పాటు నెట్‌వర్క్ అంతరాయం ఏర్పడితే ఈ జరిమానా చెల్లించాల్సి ఉంటుంది.

## ఎల్ఐసీలో మరో 5% వాటా విక్రయం?





న్యూఢిల్లీ: భారతీయ జీవిత బీమా కార్పొరేషన్ (ఎల్ఐసీ) ఈక్విటీలో మరో 5 శాతం వాటా అమ్మకానికి ప్రభుత్వం సిద్ధమవుతున్నట్టు సమాచారం. ఫాలో ఆన్ ఆఫర్ (ఎఫ్‌పీఓ) లేదా క్వాలిఫైడ్ ఇనిస్టిట్యూషన్ ప్లేస్‌మెంట్ (క్యూఐపీ) ద్వారా ఈ వాటాను విక్రయించే అవకాశం ఉందని భావిస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే ఈ వాటా విక్రయం ఉంటుందని తెలుస్తోంది. ఇది కూడా భారత ఐపీఓ చరిత్రలో మరో బాహుబలి ఇష్యూ అవుతుందని మార్కెట్ వర్గాల అంచనా. మినిమమ్ పబ్లిక్ షేర్‌హోల్డింగ్ (ఎంపీఎస్) నిబంధనలు పూర్తి చేసేందుకు ప్రభుత్వం ఈ వాటా విక్రయం తలపెట్టినట్టు సమాచారం. 2027 మే 16లోగా ఎల్ఐసీ ఈక్విటీలో కనీసం 10 శాతం ఎంపీఎస్ పూర్తి చేసేందుకు సెబీ ఈ ఏడాది మే 14న అనుమతి ఇచ్చింది. ఈ నిబంధన పూర్తి చేసేందుకు ఎల్ఐసీ ఈక్విటీలో మరో ఐదు శాతం వాటా విక్రయించాలని ప్రభుత్వం భావిస్తోంది. 2022 మే నెలలో ఎల్ఐసీ ఈక్విటీలో 3.5 శాతం వాటాను కేంద్ర ప్రభుత్వం పబ్లిక్ ఇష్యూ (ఐపీఓ) ద్వారా విక్రయించింది. ఈ బాహుబలి ఐపీఓ ద్వారా కేంద్ర ప్రభుత్వ ఖజానాకు రూ.21,000 కోట్లు చేరాయి. అయితే ఈ భారీ ఐపీఓ మదుపరులకు లిస్టింగ్ రోజే చేదు అనుభవం మిగిల్చింది. ఒక్కో షేరును రూ.949 చొప్పున జారీ చేయగా, లిస్టింగ్ రోజే రూ.902కు పడిపోయింది. గత 52 వారాల్లో ఒక దశలో రూ.597.65 కనిష్ఠ స్థాయిని తాకింది. ఈ ఏడాది జనవరి 17న మాత్రమే ఎల్ఐసీ షేరు ఐపీఓ జారీ ధరను క్రాస్ చేసింది. మంగళవారం ఎల్ఐసీ షేరు 2.49% నష్టపోయి రూ.1,079.20 వద్ద క్లోజైంది. దీంతో మరో విడత జారీ చేసే ఎఫ్‌పీఓ మదుపరులను ఎంతగా ఆకర్షిస్తుందో వేచి చూడాల్సిందే.

## శాన్ ఫ్రాన్సిస్కో నుంచి మకాం మార్చుతున్న ఎక్స్

ప్రముఖ సోషల్ మీడియా ఫ్లాట్ ఫారమ్ ఎక్స్ అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్కో నుంచి తన మకాం మార్చబోతుంది. ఈ విషయం తెలిసిన కొద్ది వ్యవధిలోనే వైరల్ అయింది. దీనిపై ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ స్పందించారు. అమెరికా పశ్చిమ తీరంలోని శాన్ ఫ్రాన్సిస్కో నుంచి కార్యకలాపాలు కొనసాగించడం కష్టతరంగా మారిందని పేర్కొన్నారు. దీంతో ఎక్స్ ప్రధాన కార్యాలయాన్ని మరో చోటికి తరలించడం తప్ప వేరే మార్గం లేదని స్పష్టం చేశారు. 2006వ సంవత్సరం నుంచి శాన్ ఫ్రాన్సిస్కోలో సంస్థ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. విద్యుత్ ఆధారిత వాహనాల తయారీ సంస్థ టెస్లా, అంతరిక్ష పరిశోధన యాత్రల సంస్థ స్పేస్ ఎక్స్ లతో పాటు, ఎక్స్ కార్యాలయాన్ని కూడా తరలిస్తామని ఎలాన్ మస్క్ కిందటి నెలలోనే ఉద్యోగులకు ఓ మెయిల్ ద్వారా తెలిపారు. 2006లో ట్విట్టర్ ప్రారంభం అయింది. ఆ తర్వాత ఎలాన్ మస్క్ చేతుల్లోకి వచ్చి ఎక్స్ గా మారే వరకు శాన్ ఫ్రాన్సిస్కోలోనే కొనసాగుతోంది. ముఖ్యంగా, చెల్లింపుల విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఎక్స్ ప్రధాన కార్యాలయంతోపాటే స్ట్రైప్, బ్లాక్ (క్యాష్ యాప్) తదితర కార్యాలయాలను కూడా వేరేచోటికి మార్చుతున్నామని మస్క్ చెప్పుకొచ్చారు. ఎక్స్ సీఈవో లిండా యక్కారినో ఇప్పటికే తమ సంస్థ ఉద్యోగులకు కార్యాలయ తరలింపుపై ఈ-మెయిల్ ద్వారా సమాచారం అందించారు. మార్పుకు అందరూ సంసిద్ధం కావాలని సూచించారు.



## 800 పాయింట్లకు పైగా లాభంతో సెన్సెక్స్




స్టాక్ మార్కెట్‌లు బుధవారం భారీ లాభాలతో ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ 863 పాయింట్ల లాభంతో 79,442 వద్ద కొనసాగుతోంది. జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ కూడా 299 పాయింట్ల లాభంతో 24,292 వద్ద ట్రేడవుతోంది. అంతర్జాతీయ మార్కెట్లలో నెలకొన్న సానుకూలతలు దేశీయ సూచీలకు దన్నుగా నిలిచాయి. ట్రేడింగ్ ప్రారంభంలోనే సెన్సెక్స్ 1046 పాయింట్లు, నిఫ్టీ 313 పాయింట్ల మేర లాభపడ్డాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, ఇన్ఫోసిస్, అల్ట్రాటెక్ సిమెంట్, అదానీ పోర్ట్స్, హెచ్‌సీఎల్ టెక్, టాటా స్టీల్, ఐటీసీ, మారుతి సుజుకి, యాక్సిస్ బ్యాంక్, సన్‌ఫార్మా, పవర్‌గ్రిడ్ సూచీలు లాభాల్లో కొనసాగుతున్నాయి. అదే సమయంలో ఏసియన్ పెయింట్స్, భారతీ ఎయిర్‌టెల్, కోటక్ బ్యాంక్, టైటాన్ సూచీలు నష్టాల్లో ఉన్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌ల విషయానికి వస్తే.. మంగళవారం అమెరికా మార్కెట్‌లు లాభాలతో ముగిశాయి. ఆసియాలో సియోల్, టోక్యో, షాంఘై, హాంకాంగ్ అన్నీ మంచి లాభాల్లో ట్రేడవుతున్నాయి. స్టాక్ ఎక్స్ఛేంజ్ డేటా ప్రకారం, మంగళవారం విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు రూ.3,531 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను అమ్మేశారు. మరోవైపు దేశీయ సంస్థాగత పెట్టుబడిదారులు రూ.3,357 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను కొనుగోలు చేశారు.

## 10 విదేశీ విమానయాన సంస్థలకు రూ.10,000 కోట్లకు పైగా జీఎస్‌టీ నోటీసులు




న్యూఢిల్లీ: మన దేశంలోని వివిధ నగరాలకు విమాన సర్వీసులు నిర్వహిస్తున్న 10 విదేశీ విమానయాన సంస్థలకు, రూ.10,000 కోట్లకు పైగా జీఎస్‌టీ నోటీసులు ఇవ్వడంపై ఇంటర్నేషనల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ (ఐఏటీఏ) అసంతృప్తి వ్యక్తం చేసింది. 'విదేశాల్లోని తమ ప్రధాన కార్యాలయాల నుంచి ఆయా సంస్థలు, భారత్‌లోని శాఖా కార్యాలయాల ద్వారా విమానాల మరమ్మతు, సిబ్బందికి చెల్లింపులు, అద్దెలు తదితర సేవలు అందించిన క్రమంలో.. రూ.10,000 కోట్ల మేర పన్ను చెల్లించాలంటూ' 10 విదేశీ విమానయాన సంస్థలకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ జీఎస్‌టీ ఇంటెలిజెన్స్ (డీజీజీఐ) షోకాజ్ నోటీసులు ఇచ్చింది. అంతర్జాతీయ విమాన రవాణా నిబంధనల్లో పేర్కొన్న అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా, ఈ పన్ను నోటీసులు జారీచేసినట్లు ఐఏటీఏ తెలిపింది. దీనిపై పలుమార్లు డీజీజీఐతో సంప్రదింపులు చేసినప్పటికీ.. ఫలితం లేకపోయిందని ఐఏటీఐ వెల్లడించింది. ప్రపంచంలో ఎక్కడా ఇలాంటి విధానాలు లేవని, భారత్ మాత్రమే ఇలా చేయడం సరికాదని పేర్కొంది. విదేశీ గమ్యస్థానాలకు సర్వీసులు నడుపుతున్న భారత విమానయాన సంస్థలు ఎప్పుడూ ఇటువంటి పన్ను నోటీసులు అందుకోలేదని గుర్తు చేసింది. దేశీయ విమానయాన సామర్థ్యంపై ఈ పరిణామం ప్రభావం చూపుతుందని, అందువల్ల ఈ సమస్యను సత్వరం పరిష్కారించాలని ప్రభుత్వాన్ని కోరింది.

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్


People's Motivation

గురువారం । ఆగస్టు । 8 । 2024




# ఒలింపిక్స్ ఫైనల్‌కు తొలి భారత మహిళా రెజ్లర్

భారత స్టార్ రెజ్లర్ వినేశ్ ఫోగాట్ సంచలన ప్రదర్శనతో పారిస్ ఒలింపిక్స్‌లో ఫైనల్స్‌కు దూసుకెళ్లింది. గతేడాది దేశ క్రీడారంగంలో 'వార్త'గా నిలిచిన ఆమె తన బాధనంతా పంటికింద బిగపట్టి విశ్వక్రీడల్లో అత్యద్భుత ప్రదర్శనతో అదరగొట్టింది. మంగళవారం మహిళల ఫ్రీస్టయిల్ 50 కిలోల సెమీఫైనల్స్‌లో ఫోగాట్.. 5-0తో యుస్నెలిస్ గుజమన్ (క్యూబా)ను ఓడించి స్వర్ణ పతక రేసులో నిలిచింది. తద్వారా తాజా ఒలింపిక్స్‌లో భారత్‌కు తొలి స్వర్ణం లేదా రజతం అందించే అవకాశాన్ని దక్కించుకుంది. ఇప్పటి వరకు భారత్‌కు మూడు కాంస్య పతకాలు రాగా అవి షూటింగ్‌లో వచ్చినవే. రెజ్లింగ్ ఫైనల్ చేరడం ద్వారా ఈ ఘనత సాధించిన తొలి భారతీయ మహిళా రెజ్లర్‌గా వినేశ్ నిలిచింది. 2016 రియో ఒలింపిక్స్ నుంచి ఈ క్రీడల్లో ఆడుతున్న ఫోగాట్‌కు ఇదే అత్యుత్తమ ప్రదర్శన. బుధవారం జరిగే ఫైనల్‌లో ఆమె యూఎస్ఏకు చెందిన హిల్డెబ్రండ్ట్ సారాతో అమీతుమీ తేల్చుకోనుంది.



## మరో బిగ్ షాక్ తగలబోతుందా?



టీమిండియాలో స్టార్ ఆల్ రౌండర్ గా కొనసాగుతున్న హార్దిక్ పాండ్యా.. గత కొంతకాలం నుంచి ఏదో ఒక విషయంతో వార్తల్లో హాట్ టాపిక్ గా మారిపోతూనే ఉన్నాడు అన్న విషయం తెలిసిందే. ఎందుకంటే ఈ ఏడాది జరిగిన ఐపిఎల్ సీజన్ కి ముందు ఏకంగా ముంబై ఇండియన్స్ జట్టు కెప్టెన్సీ చేపట్టాడు హార్దిక్. దీంతో రోహిత్ లాంటి కెప్టెన్ ను అటు హార్దిక్ పాండ్యా కారణంగానే తొలగించారు అంటూ ఆ జట్టు అభిమానులు సైతం ఈ స్టార్ ఆల్ రౌండర్ ని తెగ ట్రోలింగ్ చేశారు. దానికి తోడు అతను కెప్టెన్ గా మాత్రమే కాకుండా ఆటగాడిగా కూడా విఫలమవడంతో.. అతనిపై వచ్చిన విమర్శలు రెట్టింపు అయ్యాయి అని చెప్పాలి అయితే ఆ తర్వాత జరిగిన వరల్డ్ కప్ టోర్నీలో మాత్రం అదరగొట్టిన హార్ధిక్ పాండ్యా.. ఇక మళ్ళీ ప్రశంసలు అందుకున్నాడు. అటువెంటనే భార్య నటాషా తో విడాకులు తీసుకుని మరోసారి వార్తల్లో నిలిచాడు అన్న విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు మరోసారి వార్తల్లోకి ఎక్కాడు ఈ స్టార్ ఆల్ రౌండర్. గత ఏడాది హార్దిక్ పాండ్యాకు కెప్టెన్సీ అప్పగించిన ముంబై ఇండియన్స్ యాజమాన్యం.. ఈసారి మాత్రం యూ టర్న్ తీసుకోబోతుంది అన్నది తెలుస్తుంది. ఎందుకంటే హార్దిక్ ను కెప్టెన్సీ నుంచి తప్పించడమే కాదు ఇక అతన్ని జట్టు నుంచి వేలంలోకి వదిలేయాలని అనుకుంటుందట. 2025 ఐపీఎల్ మెగా వేలానికి ముందు ఈ స్టార్ ఆల్ రౌండర్ను వదులుకోవాలని ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీ నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఈ సీజన్లో అతను కెప్టెన్సీలో మాత్రమే కాదు అటు ప్లేయర్గా కూడా విఫలమయ్యాడు. మరి ముఖ్యంగా హార్దిక్ కెప్టెన్సీలో ముంబై ఇండియన్స్ లీగ్ స్టేజ్ కూడా దాటలేకపోయింది. ప్లేయర్గా కెప్టెన్ గా కూడా అతను విఫలం కావడంతో ఇక అతన్ని రిటైన్ చేసుకోకూడదు అని ముంబై ఇండియన్స్ జట్టు యాజమాన్యం నిర్ణయించుకుందట. అయితే ఇటీవల టీం ఇండియా టీ20 కెప్టెన్గా బాధ్యతలు చేపట్టిన సూర్య కుమార్ యాదవ్ను ముంబై ఇండియన్స్ యాజమాన్యం కెప్టెన్ గా నియమించుకునేందుకు ప్రణాళికలను సిద్ధం చేసుకుంటుంది అన్నది తెలుస్తుంది.

## ఫైనల్‌కు నీరజ్ చోప్రా

ఎవరి అంచనాలకూ అందకుండా టోక్యో ఒలింపిక్స్‌లో స్వర్ణం నెగ్గిన 'బల్లెం వీరుడు' నీరజ్ చోప్రా 'పారిస్'లో దానిని నిలబెట్టుకునేందుకు వేట మొదలుపెట్టాడు. మంగళవారం ప్రఖ్యాత స్టేట్ డి ఫ్రాన్స్ స్టేడియం వేదికగా జరిగిన జావెలిన్ త్రో క్వాలిఫికేషన్ రౌండ్‌లో ఈటెను 89.34 మీటర్లు విసిరిన అతడు అగ్రస్థానంతో ఫైనల్స్‌లో ఘనంగా అడుగుపెట్టాడు. ఈ సీజన్‌లో నీరజ్‌కు ఇదే అత్యుత్తమ ప్రదర్శన కాగా మొత్తంగా రెండో (2022లో 89.94 మీటర్లు)ది. క్వాలిఫికేషన్ రౌండ్ గ్రూప్-ఏ లో జర్మన్ అథ్లెట్ వెబర్ జులియన్ 87.76 మీటర్లతో మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. గ్రూప్-బీతో పాటు రెండు గ్రూపులలోనూ నీరజ్‌దే అత్యుత్తమ ప్రదర్శన. ఓవరాల్‌గా గ్రెనెడాకు చెందిన అండర్సన్ పీటర్స్ (88.63 మీటర్లు), వెబర్ వరుసగా రెండు, మూడు స్థానాల్లో ఉన్నారు. పాకిస్థాన్ అథ్లెట్ అర్షద్ నదీమ్ 86.59 మీటర్లతో 4వ స్థానంలో నిలిచాడు. అర్హత రౌండ్స్‌లో జావెలిన్‌ను 84 మీటర్లు దాటినవాళ్లు ఫైనల్స్‌కు వెళ్తారు. రెండు గ్రూపులలో కలిసి ఫైనల్స్‌కు 12 మంది క్వాలిఫై అయ్యారు. భారత్‌కే చెందిన కిషోర్ జెన 80.73 మీటర్లతో క్వాలిఫికేషన్ రౌండ్స్‌లోనే తేలిపోయాడు.

## భారత వన్డే జట్టు నుంచి ముగ్గురు ఔట్..





శ్రీలంకతో జరిగిన వన్డే సిరీస్‌లో భారత జట్టు ప్రదర్శన బాగా లేదు. శ్రీలంకతో జరుగుతున్న వన్డే సిరీస్‌లో టీమిండియా ఇప్పటి వరకు ఒక్క మ్యాచ్ కూడా గెలవలేకపోయింది. దీనికి చాలా మంది ఆటగాళ్లే బాధ్యులుగా మారారు. ముఖ్యంగా బ్యాట్స్‌మెన్‌పై మరింత బాధ్యత ఉంది. రెండు మ్యాచ్‌ల్లోనూ పరుగుల ఛేజింగ్‌లో టీమిండియా ఓడిపోయింది. కాగా, ఈ రెండు మ్యాచ్‌ల్లోనూ భారత జట్టు విజేతగా నిలిచేది. కానీ, కీలక ప్లేయర్లు హ్యాండివ్వడంతో ఓటమిపాలైంది. కెప్టెన్ రోహిత్ శర్మ రెండు మ్యాచ్‌ల్లోనూ టీమ్ ఇండియాకు అద్భుతమైన ఆరంభాన్ని అందించాడు. అయినప్పటికీ భారత జట్టు మ్యాచ్‌లో ఓడిపోయింది. మూడో వన్డేలో కూడా టీమ్ ఇండియా ఓడిపోతే.. ఈ సిరీస్ తర్వాత కొంత మంది ఆటగాళ్లను తప్పుపట్టే అవకాశం ఉంది. భారత్ తరపున శ్రీలంక సిరీస్‌లో ఆడే అవకాశం ఖలీల్ అహ్మద్‌కు ఇంకా రాలేదు. అతను బ్యాకప్‌గా మాత్రమే జట్టులో చేరాడు. ఈ కారణంగా అతనికి ప్లేయింగ్ ఎలెవన్‌లో అవకాశం ఇవ్వడం లేదు. జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ షమీ జట్టులోకి తిరిగి వచ్చిన వెంటనే, ఖలీల్ అహ్మద్ తొలగించబడతాడు. ఆ తర్వాత అతను %ాణ×% జట్టులోకి తిరిగి రావడం కష్టంగా కనిపిస్తోంది. శివమ్ దూబే ఆల్‌రౌండర్‌గా తయారవుతున్నాడు. కానీ, అతను ఇప్పటివరకు ఏమాత్రం మెప్పించలేకపోయాడు. మొదటి రెండు మ్యాచ్‌ల్లో అతని బౌలింగ్ బాగానే ఉంది. కానీ, బ్యాటింగ్‌లో అవసరమైనప్పుడు అతను ఫ్లాప్ అయ్యాడు. టీమ్ ఇండియాకు రియాన్ పరాగ్ ఎంపిక కూడా ఉంది. ఇది కాకుండా, హార్దిక్ పాండ్యా ఇప్పటికే ఉన్నాడు. ఇటువంటి పరిస్థితిలో, శివమ్ దూబే వన్డేల నుంచి రిటైర్ కావచ్చని తెలుస్తోంది. వన్డేల్లో శ్రేయాస్ అయ్యర్‌పై చాలా నమ్మకం ఉంది. కానీ, ఇప్పటి వరకు అతను అవసరమైన స్థాయిలో రాణించలేకపోయాడు. తొలి మ్యాచ్‌లో శ్రేయాస్ అయ్యర్ 23 పరుగులు చేయగా, రెండో మ్యాచ్‌లో 7 పరుగులు మాత్రమే చేయగలిగాడు. మిడిలార్డర్‌లో రిషబ్ పంత్ ఉండటం, సంజూ శాంసన్ కూడా గొప్ప ఎంపిక. సూర్యకుమార్ యాదవ్ కూడా వన్డే జట్టులోకి రావచ్చు. ఈ కారణంగా, శ్రేయాస్ అయ్యర్ వన్డే జట్టు నుంచి శాశ్వతంగా తొలగించబడవచ్చు.

## సెరెనా విలియమ్స్‌కు అవమానం..

టెన్నిస్ దిగ్గజం సెరెనా విలియమ్స్‌కు పారిస్‌లో తీవ్ర అవమానం జరిగింది. పారిస్ ఒలింపిక్స్‌కు కుటుంబంతో హాజరైన ఆమెను ఓ రెస్టరెంట్ లోపలికి అనుమతించకపోవడం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తనకు రెస్టరెంట్ ఎంట్రీ ఇవ్వకపోవడంపై సెరెనా ఎక్స్ వేదికగా పోస్టు పెట్టింది. దానికి రెస్టరెంట్ మేనేజ్‌మెంట్ స్పందించడం గమనార్హం. పారిస్‌లోని పెనిన్‌సులా రూఫ్ టాప్ రెస్టరెంట్ వేదికగా ఈ ఘటన జరిగింది. "ఖాళీగా ఉన్న పెనిన్‌సులా రూఫ్‌టాప్ రెస్టరెంట్‌లో తినేందుకు కుటుంబంతో కలిసి వెళ్లా. కానీ, నన్ను లోపలికి అనుమతించలేదు. నా పిల్లలతో ఎప్పుడూ వెళ్లను" అంటూ ఒలింపిక్స్ 2024ను ట్యాగ్ చేస్తూ సెరెనా పోస్టు పెట్టింది. సెరెనా పోస్టుపై పెనిన్‌సులా రెస్టరెంట్ స్టాఫ్ మాక్సిమ్ మన్నెవే స్పందించారు. సెరెనా ఓ స్ట్రోలర్ (చిన్న పిల్లల బండి)తోపాటు మరొక మహిళ వచ్చారని పేర్కొన్నారు. సెరెనా వచ్చేటప్పటికి కేవలం రెండు టేబుళ్లు మాత్రమే ఖాళీగా ఉన్నాయని.. అదీనూ వేరే క్లయింట్స్ రిజర్వ్ చేసుకున్నారని తెలిపారు. అయితే, విలియమ్స్ వచ్చినప్పుడు తాను లేనని వివరణ ఇచ్చారు. "సెరెనా విలియమ్స్‌ను మా కొలీగ్ గుర్తించలేకపోవడంతో ఈ సమస్య వచ్చింది. ఇతర క్లయింట్స్‌కు చెప్పినట్లే ఆమెకు కూడా సమాధానం ఇచ్చాడు. టేబుల్ అందుబాటులోకి వచ్చేవరకు బార్ వద్ద వేచి ఉండాలని సూచించాడు. ఇక్కడేదీ వ్యక్తిగతం కాదు" అని మాక్సిమ్ వెల్లడించారు.







## కెప్టెన్ రోహిత్‌ను ఊరిస్తున్న.. మరో అరుదైన రికార్డ్?





వరల్డ్ క్రికెట్లో ఉన్న అద్భుత ఆటగాళ్లలో టీమిండియా కెప్టెన్ గా కొనసాగుతున్న రోహిత్ శర్మ కూడా మొదటి వరుసలో ఉంటాడు అనే విషయం తెలిసిందే. భారత జట్టు తరఫున ఓపెనర్గా బరిలోకి దిగుతూ ఎప్పుడు మంచి ఆరంభాలు అందిస్తూ జట్టు విజయాలలో కీలకపాత్ర వహిస్తూ ఉంటాడు రోహిత్ శర్మ. అయితే ప్రస్తుతం కెరియర్ ముగింపు దశలో ఉన్న రోహిత్ శర్మ.. యువ ఆటగాళ్లకు మించి దూకుడు అయిన ప్రదర్శనతో టాక్ ఆఫ్ ది ఇండియన్ క్రికెట్ గా మారిపోతున్నారు అని చెప్పాలి. ప్రస్తుతం భారత జట్టు శ్రీలంక పర్యటనలో ఉంది. అయితే శ్రీలంక పర్యటనలో భాగంగా ఇప్పటికే ్20 సిరీస్ గెలుచుకున్న టీమిండియా.. ఇప్పుడు వన్డే సిరీస్ ఆడుతుంది. ఈ క్రమంలోనే మొదటి వన్డే మ్యాచ్ డ్రాగా ముగియగా.. రెండో వన్డే మ్యాచ్లో అటు శ్రీలంక విజయం సాధించింది. కాగా నేడు మూడో వన్డే మ్యాచ్ జరగబోతుంది అన్న విషయం తెలిసిందే. అయితే భారత గెలుపోటములతో సంబంధం లేకుండా అటు కెప్టెన్ రోహిత్ శర్మ మాత్రం జట్టు విజయం కోసం తన వంతు పాత్ర పోషిస్తూ ఉన్నాడు. మెరుపు ఇన్నింగ్స్ లు ఆడుతూ ఆకట్టుకుంటున్నాడు. ఈ క్రమంలోనే వరుసగా అరుదైన రికార్డులు కొడుతూ దూసుకుపోతూ ఉన్నాడు అన్న విషయం తెలిసిందే. అయితే ఇప్పటికే వన్డే సిరీస్ లో పలు రికార్డులను తన ఖాతాలో వేసుకున్న రోహిత్ శర్మను.. ఇక ఇప్పుడు మరో రికార్డు ఊరిస్తుంది. అంతర్జాతీయ వన్డే ఫార్మాట్లో మరో రికార్డుకు చేరువయ్యాడు రోహిత్ శర్మ. మరో రెండు సిక్సర్లు కొట్టాడు అంటే చాలు వన్డే ఫార్మాట్లో అత్యధిక సిక్సర్లు కొట్టిన రెండవ ఆటగాడిగా నిలుస్తాడు. ప్రస్తుతం 331 సిక్సర్లతో క్రిస్ గేల్ రెండవ స్థానంలో ఉండగా రోహిత్ శర్మ 330 సిక్సర్లతో మూడవ స్థానంలో కొనసాగుతున్నాడు. కాగా నేడు జరిగే మూడో వన్డే మ్యాచ్లో రోహిత్ శర్మ రెండు సిక్సర్లు కొడితే ఈ రికార్డును సొంతం చేసుకునే అవకాశం ఉంది. ఈ జాబితాలో 351 సిక్సర్లతో పాకిస్తాన్ మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిది మొదటి స్థానంలో ఉన్నాడు అని చెప్పాలి.

## గంభీర్.. ఎక్కువ కాలం కోచ్‌గా ఉండలేడు





భారత క్రికెట్‌లో ఇటీవల అనూహ్యమైన మార్పులు జరిగాయి అన్న విషయం తెలిసిందే. భారత జట్టుకు టి20 కెప్టెన్ గా సూర్య కుమార్ యాదవ్ బాధ్యతలు చేపడితే.. ఇక ప్రధాన కోచ్ గా ఉన్న రాహుల్ ద్రావిడ్ పదవీకాలం ముగియడంతో కొత్త కోచ్ గా టీమిండియా మాజీ ప్లేయర్ గౌతమ్ గంభీర్ ఎన్నికయ్యాడు. ఈ క్రమంలోనే గౌతమ్ గంభీర్ కోచ్ గా భారత జట్టులో ఎలాంటి మార్పులు తీసుకొస్తాడు అనే విషయం పైన అందరిలో ఆసక్తి నెలకొంది అన్న విషయం తెలిసిందే. అయితే కోచ్గా రావడం రావడమే ఇక ఎన్నో సంచలన మార్పులు చేస్తూ ఉన్నాడు గౌతమ్ గంభీర్ మొన్నటి వరకు స్పెషలిస్ట్ బ్యాట్స్మెన్ గా మాత్రమే కొనసాగిన ఆటగాళ్లతో ఏకంగా బౌలింగ్ కూడా వేయిస్తూ ఉండడం చూస్తూ ఉన్నాం. గిల్, సూర్య కుమార్ యాదవ్, రింకు సింగ్ లాంటి స్పెషలిస్ట్ బ్యాట్స్మెన్లు ఇప్పటివరకు బౌలింగ్ వేశారు. మొన్నటికి మొన్న ఏకంగా కెప్టెన్ రోహిత్ శర్మ సైతం ఇలా బౌలింగ్ వేయడం చూసాము అన్న విషయం తెలిసిందే. అయితే గౌతమ్ గంభీర్ ఇలా ప్రయోగాలు చేయడం బాగానే ఉంది కానీ కొన్ని కొన్ని సార్లు ఇలాంటి ప్రయోగాలు భారత జట్టునే దెబ్బకొడుతూ ఉన్నాయి. ఎందుకంటే మొన్నటికి రెండో వన్డే మ్యాచ్లో గెలవాల్సిన పరిస్థితుల్లో కూడా టీమిండియా ఓటమిపాలై విమర్శలు ఎదుర్కొంటూ ఉంది అని చెప్పాలి. ఈ క్రమంలోనే కోచ్ గౌతమ్ గంభీర్ కారణంగానే భారత జట్టుకు ఇలాంటి పరిస్థితి వచ్చింది అంటూ కొంతమంది క్రికెట్ ఫ్యాన్స్ కూడా అభిప్రాయం వ్యక్తం చేస్తూ ఉన్నారు. అయితే ఇదే విషయం గురించి టీమ్ ఇండియా మాజీ క్రికెటర్ జోగేందర్ శర్మ మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు ప్రతి విషయంలో ముక్కు సూటిగా ఉండే గౌతం గంభీర్ భారత హెడ్ కోచ్గా ఎక్కువ కాలం ఉండలేడని జోగేందర్ శర్మ అభిప్రాయం వ్యక్తం చేశాడు. తనకు అతనిపై వ్యక్తిగత ద్వేషం ఏమీ లేదు గౌతమ్ గంభీర్ సొంతంగా నిర్ణయాలు తీసుకునే వ్యక్తి. ఏ పనినైనా సరే నిజాయితీగా చేసే వ్యక్తి అలాంటి వాళ్లకి కొన్ని కొన్ని సార్లు ప్లేయర్లతో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. ఇలాంటి సమయంలో గౌతమ్ గంభీర్ నిర్భయంగా అన్ని మాట్లాడేస్తూ ఉంటాడు. అందుకే ఎక్కువ కాలం పాటు గౌతమ్ గంభీర్ కోచ్ గా కొనసాగకపోవచ్చు అంటూ అభిప్రాయం వ్యక్తం చేశాడు జోగిందర్ శర్మ.

గురువారం । ఆగస్టు । 8 । 2024

08 సినిమా న్యూస్

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# వయనాడ్ బాధితులకు ప్రభాస్ అండ

## 2కోట్ల విరాళం ప్రకటించినట్లు టీమ్ ప్రకటన

కష్టాల్లో ఉన్నవారికి చేయూత అందించడానికి నటుడు ప్రభాస్ ఎప్పడూ ముందుంటారు. తాజాగా ఆయన మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు. కేరళలోని వయనాడ్ జిల్లాలో చోటుచేసుకున్న విషాదాన్ని దృష్టిలో ఉంచుకుని భారీ విరాళాన్ని ప్రకటించారు. ఈమేరకు కేరళ సీఎం రిలీఫ్ ఫండ్‌కు ప్రభాస్ రూ.2 కోట్లు విరాళం ఇస్తున్నట్లు ఆయన టీమ్ తెలిపింది. దీనిపై సినీ ప్రియులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. టాలీవుడ్ నుంచి అంత మొత్తంలో విరాళాన్ని చెల్లించిన హీరో ఆయనే కావడం విశేషమని నెటిజన్లు అనుకుంటున్నారు. ఆయన గొప్ప మనసుని మెచ్చుకుంటున్నారు. వయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగిపడి వందలాది మంది ప్రాణాలు కోల్పోయిన ఘటన అందరినీ కలచివేస్తోంది. సహాయక చర్యల కోసం పలువురు సినీతారలు ముందుకొచ్చి ఆపన్న హస్తం అందిస్తున్నారు. ఆ విషాద ఘటనపై స్పందించిన చిరంజీవి, రామ్‌చరణ్ రూ.కోటి విరాళంగా ప్రకటించారు. అల్లు అర్జున్ రూ.25 లక్షలు కేరళ సీఎం సహాయ నిధికి అందిస్తున్నట్లు తెలిపారు. హీరో సూర్య, ఆయన భార్య జ్యోతిక, సోదరుడు కార్తి సంయుక్తంగా రూ.50 లక్షలు, నయనతార - విఘ్నేశ్ శివన్ దంపతులు రూ.20 లక్షలు మలయాళ నటులు మమ్ముట్టి, ఆయన తనయుడు దుల్కర్ సల్మాన్ కలిపి రూ.35 లక్షలు, ఫహాద్ ఫాజిల్ రూ.25 లక్షలు, కమల్ హాసన్ రూ. 25 లక్షలు, విక్రమ్ రూ.20 లక్షలు, రష్మిక రూ.10 లక్షల విరాళం ప్రకటించారు. మరోవైపు నటుడు మోహన్‌లాల్ స్వయంగా సహాయక చర్యల్లో పాల్గొన్నారు. తాను వ్యవస్థాపకుడిగా ఉన్న విశ్వశాంతి ఫౌండేషన్ ద్వారా రూ. 3 కోట్ల విరాళం బాధితుల కోసం ఇస్తున్నట్టు తెలిపారు.





# రాజ్‌తో రిలేషన్‌షిప్...త్వరలోనే పెళ్లి

## దూత వెబ్‌సిరిస్ నటి ప్రియా భవానీ శంకర్ వెల్లడి

'ధూత'వెబ్ సిరీస్‌తో తెలుగు ప్రేక్షకులకు చేరువైన నటి ప్రియా భవానీ శంకర్ తాజాగా తన పెళ్లి గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాజ్ అనే వ్యక్తితో తాను దాదాపు పదేళ్ల నుంచి రిలేషన్‌లో ఉన్నానని తెలిపారు. వివాహ బంధంలోకి అడుగుపెట్టాలని ఎప్పటినుంచో అనుకుంటున్నామని.. వచ్చే ఏడాది తప్పకుండా పెళ్లి చేసుకుంటామన్నారు. సినీ పరిశ్రమలోకి రాక ముందునుంచే రాజ్‌తో నేను ప్రేమలో ఉన్నా. మేమిద్దరం విడిపోయామంటూ ఇప్పటికే ఎన్నోసార్లు వార్తలు వచ్చాయి. వాటిని పెద్దగా పట్టించుకోలేదు. ఇప్పటివరకూ నేను చాలామంది నటులతో కలిసి వర్క్ చేశా. వారితో ఉన్న స్నేహం కారణంగా.. పుట్టినరోజు, లేదా ఏదైనా స్పెషల్ డే వచ్చినప్పుడు వారికి విషెస్ చెబుతూ సోషల్‌మీడియాలో పోస్ట్ పెట్టేదాన్ని. అలా, పెట్టడమే ఆలస్యం.. వారితో నేను రిలేషన్‌లో ఉన్నానంటూ వార్తలు వచ్చేవి. అదృష్టంకొద్దీ ఇప్పుడు ఆ తారలకు పెళ్లి కూడా అయింది అని ఆమె నవ్వుతూ చెప్పారు. చెన్నైకు చెందిన ప్రియా భవానీశంకర్.. 'మేయాద మాన్'తో నటిగా తెరంగేట్రం చేశారు. 2023లో విడుదలైన 'కళ్యాణం కమనీయం'తో ఆమె తెలుగులోకి ఎంట్రీ ఇచ్చారు. సంతోష్ శోభన్ హీరోగా నటించిన ఆ సినిమా మిశ్రమ స్పందనలకే పరిమితమైంది. అనంతరం ఆమె 'ధూత'లో నాగచైతన్య సతీమణిగా కనిపించి ప్రేక్షకులను అలరించారు.




# ఆనందో బ్రహ్మకు సీక్వెల్

తెలుగు సినీ పరిశ్రమలో ఇప్పుడు సీక్వెల్స్‌కు, ఫ్రాంఛైజీలకు మంచి సీజన్ నడుస్తోంది. ప్రస్తుతం తెలుగులో పలు సీక్వెల్స్ సెట్స్ మీద వున్నాయి. ఇందులో ఈ భాగంగానే తాప్సీ కథానాయికగా నటించిన విజయవంతమైన హారర్ కామెడీ థ్రిల్లర్ ఆనందో బ్రహ్మకు సీక్వెల్ రాబోతుంది. ఇంతకు ముందు ఆనందో బ్రహ్మ చిత్రాన్ని తెరకెక్కించిన దర్శక నిర్మాత మహి.వి.రాఘవ ఈ సీక్వెల్‌ను రూపొందించడానికి సన్నాహాలు చేస్తున్నాడు.ప్రస్తుతం ఆనందో బ్రహ్మకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ మొదలయ్యాయి. అయితే ఈ చిత్రం మొదటిభాగంలో నటించిన కథానాయిక తాప్సీని ఒప్పించే పనిలో వున్నాడు మహి. ఈ సీక్వెల్ కోసం ఆమెను సంప్రదించి ఒప్పించినట్లు తెలిసింది. అంతేకాదు ఈ సినిమలో ఓ యంగ్‌హీరో కూడా ముఖ్యపాత్రలో కనిపించబోతున్నాడు. తెలుగుతో పాటు తమిళ, మలయాళ, హిందీ, కన్నడ భాషల్లో ఈ చిత్రాన్ని చేయాలనే ఆలోచనలో వున్నారు దర్శక నిర్మాతలు. ఆనందో బ్రహ్మను తమిళంలో పెట్రోమాక్స్‌గా రిమేక్ చేయగా.. ఇందులో తమన్నా కథానాయికగా నటించింది.

# తమిళ బ్లాక్ బ్లస్టర్ సూపర్ డీలక్స్ 9న విడుదల




కోలీవుడ్‌లో ఎప్పుడో విడుదలై ఘన విజయం సాధించిన మాస్టర్ పీస్ చిత్రం.. ఇన్నాళ్ల తర్వాత తెలుగులో గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమైంది. మక్కల్ సెల్వన్ విజయ సేతుపతి, 'పుష్ప' ఫేమ్ ఫహద్ ఫాసిల్ , సమంత ముఖ్య పాత్రల్లో రమ్యకృష్ణ, మిస్కిన్, గాయత్రి, భగవతి పెరుమాళ్ ఇతర ముఖ్య పాత్రల్లో నటించిన మాస్టర్ పీస్ చిత్రం 'సూపర్ డీలక్స్'. ఈ సినిమా తమిళ్‌లో బ్లాక్‌బస్టర్ విజయాన్ని సొంతం చేసుకుంది. ఇప్పుడీ మూవీ ఆగస్ట్ 9న తెలుగులో గ్రాండ్ రిలీజ్ సిద్ధమైంది. విజయ్ సేతుపతిలోని విలక్షణతను చాటిన ఈ సినిమా తమిళ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. విజయ్ సేతుపతి ఈ సినిమాలో స్పెషల్ లేడీ క్యారెక్టర్ రోల్‌లో నటించారు. ఆయన చేసిన పాత్రకుగానూ ఎన్నో అవార్డ్స్ అందుకున్నారు. ఫహద్ ఫాసిల్, సమంత, రమ్యకృష్ణ పాత్రలు ఈ సినిమాకు మరో ప్రత్యేక ఆకర్షణ. యువన్ శంకర్ రాజా మ్యూజిక్ అందించారు. నాలుగు విభిన్న కథలను జోడించి చిత్రీకరించిన ఈ చిత్రం ఎన్నో అవార్డులను, క్రిటిక్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ అందుకుంది. తమిళంలో బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచిన సూపర్ డీలక్స్ సినిమా ఇప్పుడు తెలుగులోనూ ఘన విజయం సాధిస్తుందని మేకర్స్ భావిస్తున్నారు. ఆగస్ట్ 9న టాలీవుడ్‌లో పలు సినిమాలు రిలీజ్‌కు ఉన్నప్పటికీ.. 400కి పైగా థియేటర్లలో ఈ సినిమాను విడుదల చేయబోతున్నట్లుగా మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.




# అఖిల్ అక్కినేనికి కలసిరాని కాలం

## ఓ మంచి సినిమా కోసం తండ్రి నాగ్ యత్నాలు

హీరోగా అఖిల్ అక్కినేనికి కలిసి రావడం లేదు. చిన్నప్పుడు చేసిన 'సిసింద్రీ', గెస్ట్ అప్పీరియెన్స్ ఇచ్చి 'మనం' మినహా.. అఖిల్‌కు చెప్పుకోవడానికి సరైన హిట్ ఇంత వరకు పడలేదనే చెప్పుకోవాలి. ఎలాగైనా అఖిల్‌కి ఓ బ్లాక్‌బస్టర్ ఇవ్వాలని తండ్రి నాగార్జున చేయని ప్రయత్నాలు లేవు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కి, ఎన్నో అంచనాల నడుమ విడుదలైన 'ఏజెంట్' మూవీ కూడా అఖిల్‌కు సక్సెస్‌ని ఇవ్వలేకపోయింది. ఆ సినిమా వచ్చి సంవత్సరం పూర్తయినా.. ఇంత వరకు అఖిల్ తర్వాత సినిమాకు సంబంధించి ఎటువంటి ప్రకటనా రాలేదంటే.. అఖిల్ విషయంలో అక్కినేని ఫ్యామిలీ ఎంత డైలామాలో ఉందో అర్థం చేసుకోవచ్చు. అసలు అఖిల్ కు ఎలాంటి సినిమా పడాలి? అఖిల్‌ని ఎలా ప్రేక్షకులలో నిలబెట్టాలి? అనే ఆలోచనలో ఉన్న అక్కినేని ఫ్యామిలీ.. చివరకు ఓ నిర్ణయానికి వచ్చినట్లుగా తెలుస్తోంది. అఖిల్ చేయబోయే తదుపరి సినిమా కోసం.. కింగ్ నాగార్జునతో పాటు యువసామ్రాట్ అక్కినేని నాగచైతన్య కూడా రంగంలోకి దిగబోతున్నట్లుగా టాలీవుడ్‌లో టాక్ వినబడుతోంది. నాగార్జున, నాగచైతన్యలు.. అఖిల్ తదుపరి సినిమాను నిర్మించాలనే ఆలోచనలో ఉన్నారట. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించి అనౌన్స్‌మెంట్ రానుందనేలా టాలీవుడ్ సర్కిల్స్‌లో వార్తలు వినబడుతున్నాయి. వాస్తవానికి 'ఏజెంట్' తర్వాత అఖిల్ చేయబోయే సినిమా యూవీ క్రియేషన్స్ బ్యానర్‌లో ఉంటుందనేలా ఏడాది కాలంగా ప్రచారం జరుగుతూనే ఉంది కానీ.. ఈ ప్రాజెక్ట్ ముందుకు వెళుతున్నట్లుగా అయితే ఎటువంటి అప్డేట్ ఇంత వరకు రాలేదు. ఆ ప్రాజెక్ట్ సంగతి ఏమోగానీ.. ఇప్పుడు ఓ యువ దర్శకుడు చెప్పిన స్టోరీ నచ్చటంతో అఖిల్‌తో సినిమా చేసేందుకు నాగార్జునతో పాటు, నాగ చైతన్య కూడా రంగంలోకి దిగుతున్నట్లు సమాచారం. కిరణ్ అబ్బవరంతో 'వినరో భాగ్యము విష్ణు కథ' వంటి హిట్టు సినిమా తీసిన మురళీ కిషోర్ చెప్పిన కథ నచ్చడంతో.. అఖిల్ నెక్ట్స్ ప్రాజెక్ట్‌గా ఈ సినిమా ఉండబోతుందని, ఈ సినిమాకు 'లెనిన్' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లుగా తెలుస్తోంది. అంతా సెట్టయితే.. అన్నపూర్ణ స్టూడియోస్‌కు అనుబంధంగా మనం ఎంటర్‌ప్రైజెస్ అనే బ్యానర్‌లో ఈ సినిమాను నాగార్జున, చైతన్య నిర్మించాలని చూస్తున్నారని టాక్. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com